# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 267 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం | 16 మే 2024 | పేజీలు : 12 | వెల: 2/-

## సీఎస్ జవహర్‌రెడ్డితో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా సమావేశం

- పోలింగ్ తర్వాత రాష్ట్రంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు సమన్లు
- ఈ నేపథ్యంలోనే సచివాలయంలో సీఎస్, డీజీపీ అత్యవసర భేటీ గురువారం ఢిల్లీ వెళ్లి వివరణ ఇవ్వనున్న సీఎస్, డీజీపీ

వివరాలు 2లో..

# ఏపీలో పోలింగ్.. 81.86 శాతం

- ఏపీలో రికార్డ్‌స్థాయిలో ఎన్నికల పోలింగ్ శాతం
- ఈసారి ఏకంగా 80శాతంకుపైగా పోలింగ్ నమోదు
- పూర్తి స్థాయిలో జిల్లాల వారీగా లెక్కలు రావాలి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి కూడా రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఈసారి ఏకంగా 80శాతం పోలింగ్ దాటిపోయింది.. 2019 ఎన్నికలతో పోలిస్తే పోలింగ్

వివరాలు 2లో..




**జిల్లాల వారీగా పోలింగ్ శాతం**

| జిల్లా | పోలింగ్ శాతం |
|---|---|
| డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ | 83.84 |
| ఏలూరు | 83.67 |
| సత్యసాయి | 84.63 |
| చిత్తూరు | 87.09 |
| ప్రకాశం | 87.09 |
| బాపట్ల | 85.15 |
| కృష్ణా | 84.05 |
| అనకాపల్లి | 83.84 |
| పశ్చిమగోదావరి | 82.59 |
| నంద్యాల | 82.09 |
| విజయనగరం | 81.33 |
| తూర్పుగోదావరి | 80.93 |
| అనంతపురం | 81.08 |
| ఎన్టీఆర్ | 79.36 |
| కడప | 79.58 |
| పల్నాడు | 85.65 |
| నెల్లూరు | 79.63 |
| తిరుపతి | 78.63 |
| కాకినాడ | 80.31 |
| అన్నమయ్య | 77.83 |
| కర్నూలు | 76.42 |
| గుంటూరు | 78.81 |
| శ్రీకాకుళం | 75.59 |
| పార్వతీపురం మన్యం | 77.10 |
| విశాఖపట్నం | 68.63 |
| అల్లూరి సీతారామరాజు | 70.20 |

# పిండానికీ జీవించే హక్కు ఉంటుంది..

## సుప్రీంకోర్టు కీలక తీర్పు



గర్భస్త పిండానికి కూడా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పిండాన్ని తొలగించే హక్కు ఎవరికి లేదని సూచించింది గర్భస్త పిండానికి కూడా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పిండాన్ని తొలగించే హక్కు ఎవరికి లేదని సూచించింది. ఈ మేరకు 27 వారాల గర్భాన్ని తొలగించాలని 20 ఏళ్ల వివాహిత వేసిన పిటిషన్ పై కోర్టు ఇలా తెలియజేసింది. మే 3న తన గర్భాన్ని తొలగించేందుకు నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేసిన కోర్టు ఈ విధమైన వ్యాఖ్యలు చేసింది. కడుపులో ఉన్న బిడ్డకు జీవించే హక్కు లేదా అని ప్రశ్నించింది. చట్టం తల్లి గురించే మాట్లాడుతుందని ఆమె తరఫు న్యాయవాది తెలిపినా కోర్టు ఆక్షేపించింది. గర్భం దాల్చి 7 నెలలు పూర్తయిందని పేర్కొంది. పిల్లలకు ఎదిగే హక్కు లేదా? పిండం కడుపులో ఉందని, ప్రసవించే వరకు అది తల్లి హక్కు అని ఆమె తరఫు న్యాయవాది వాదించినా ధర్మాసనం ఒప్పుకోలేదు.

ఆమె మానసిక పరిస్థితి సరిగా లేదని ఆమె తరఫు

వివరాలు 2లో..

# నేడు మహారాష్ట్రకు చంద్రబాబు..

## కొల్లాపూర్ ఆలయాన్ని సందర్శించనున్న టీడీపీ అధినేత

**శ్రీమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు**

**ఆపై షిర్డీ వెళ్లి సాయిబాబా ఆలయ సందర్శన**

**ఎన్నికలు ముగిసిన వెంటనే తిరుమల వెళ్లిన బాబు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నేడు మహారాష్ట్రలోని కొల్హాపూర్ వెళ్లనున్నారు. అక్కడి శ్రీమహాలక్ష్మి ఆలయాన్ని

వివరాలు 2లో..

# ఓటమి భయంతో ప్లాన్‌బిని ప్రవేశ పెట్టిన జగన్ రెడ్డి..

## పోలింగ్ బూత్ లలో దాడులకు దిగిన వైసీపీ నేతలు

- పోలింగ్ బూత్ లకు ఓటర్లు రాకుండా చేసి గెలవాలని ప్లాన్
- రాక్షస పాలనను తరిమి కొట్టడానికి కంకణం కట్టుకున్న ప్రజలు
- రాష్ట్రంలో పెను మార్పు.. భారీగా పోలింగ్ శాతం నమోదు
- ఫ్రస్టేషన్ లో టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలపై వైసీపీ నేతల దాడులు
- రాష్ట్రంలో వైసీపీ నేతల విధ్వంసంపై గవర్నర్ కు ఫిర్యాదు
- టీడీపీ నేతలు: వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, శ్రీకృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి ఓటర్లు బూత్ లకు రాకుండా చేసి గెలవాలని జగన్ రెడ్డి ప్లాన్ చేశాడు. కాని ప్రజలు రాక్షస పాలనను తరిమికొట్టడానికి కంకణం కట్టుకున్నారు. ఓటు వేయడానికి పోలింగ్ బూత్ లకు పోటెత్తారు. దీంతో ఓడిపోతున్నామన్న ఫ్రస్టేషన్ లో వైసీపీ నేతలు దాడులకు తెగబడ్డారని టీడీపీ నేతలు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. జగన్ కు ఓడిపోతున్నానని అర్థం అయ్యింది. అందుకే ఫస్టేషన్ లో ప్లాన్ బీ ప్రవేశ పెట్టాడు. అరాచకానికి తెరలేపాడు. దౌర్జన్యానికి దిగబడ్డారు. పోలింగ్ బూత్ లలో విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేశాడు. ఓటర్లు

వివరాలు 2లో..




# జేసీ ప్రభాకర్ రెడ్డికి తీవ్ర అస్వస్థత...

వివరాలు 2లో..



# ఏపీ ప్రజలకు బిగ్ అలర్ట్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో గత కొద్ది రోజులు నుంచి అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మళ్లీ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశాలున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. మే 19 నాటికి ఉత్తర కోస్తాలో ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉందని సమాచారం. రాయలసీమ, దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని తెలిపింది.



# ఎడిటర్ వాయిస్


## ఆందోళనకరం

సామాన్య ప్రజానీకంపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం ఏమాత్రం తగ్గకపోగా, పైపైకే ఎగబాకుతుండటం తీవ్ర ఆందోళనకరం. కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 18 బేసిస్ పాయింట్లు, నెలవారీ రేటు ప్రాతిపదికన గత నెలతో పోలిస్తే 0.74 శాతం పెరుగుదల నమోదైంది. గడిచిన నాలుగు నెలల కాలంలో ఈ స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదు కావడం ఇదే మొదటి సారి. ఏప్రిల్ నెలలో దేశమంతా నెలకొన్న విపరీతమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల ప్రభావం దీనికి అదనంగా చేరనుంది. మే నెలలో కూడా ఇప్పటి వరకు దాదాపుగా అదేరకమైన వాతావరణ పరిస్థితి కొనసాగుతుండటంతో గోధుమలతో పాటు, కూరగాయలు, పండ్లు, పాలు, పౌల్ట్రీ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. ఫలితంగా రానున్న రోజుల్లో ఆహార ద్రవ్యోల్బణం ఇంకా తీవ్రమవుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు మరింతగా పెరిగి సామాన్యులకు పెనుభారంగా మారతాయన్న అంచనాలు కలవరానికి గురిచేస్తున్నాయి. నిజానికి నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుండి ఆహారవస్తువుల ధరలు పైపైకే చూస్తున్నాయి. 2023వ సంవత్సరం నవంబర్‌లో ఆహార ద్రవ్యోల్బణం మొదటిసారి 8శాతం దాటింది. అప్పటి నుండి ఇంకా పైపైకే దూసుకుపోతోంది గానీ, కిందకి దిగే సూచనలే కనిపించడం లేదు. నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరించిన కార్పొరేట్ అనుకూల, పేదల వ్యతిరేక ఆర్థిక విధానాలే దీనికి కారణం.

తాజా గణాంకాల ప్రకారం పట్టణ ప్రాంతంతో పోలిస్తే గ్రామీణ ప్రజలపై భారం మరింత ఎక్కువగా పడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల ద్రవ్యోల్బణం ఇప్పటికీ 5 శాతం కంటే ఎక్కువగా నమోదవుతోంది. ఏప్రిల్ నెల గణాంకాల్లో ఇది 5.43 శాతంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 4.11 శాతంగా నమోదైంది. గత సంవత్సరంతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఆహారధాన్యాల ధరలు 8.75 శాతం పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఈ పెరుగుదల 8.56 శాతంగా ఉంది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలపై పెరుగుతున్న ఒత్తిడికి ఈ పరిస్థితే నిదర్శనం.

వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకుని సతమతమవుతుండగా, కనీస మద్దతు ధరల కోసం రైతాంగం ఏళ్లతరబడి పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఉపాధి హామీ చట్టం ఊపిరి తీసేలా ఏటికేడాది కేంద్ర ప్రభుత్వం నిధులను దిగ్గోస్తోంది. ఫలితంగా గ్రామీణ భారతం గతంలో ఎన్నడూ లేని విధంగా ఉసూరుమంటోంది!

మార్చి నెలతో పోలిస్తే తృణధాన్యాల ధరలు 8.63శాతం, పండ్లు 5.22,నూనెలు 9.43, మాంసం-చేపల ధరలు 8.17శాతం మేర పెరి గాయి. కూరగాయలు, వంటనూనెల ధరలు వరుసగా రెండు నెలల్లోనూ (మార్చి, ఏప్రిల్)27.8, 16.8 శాతం మేర పెరగడం సామాన్యుడి జేబుకి పడిన చిల్లుకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ , ధరల పర్యవేక్షణ విభాగం విడుదల చేసిన నివేదిక ప్రకారం గత సంవత్సరం మే నెలతో పోలిస్తే ఈ ఏడాది మే నెలలో బియ్యం ధరలు సగటున 14.3శాతం పెరిగాయి. గోధుమల ధరలు 6.4శాతం ఎక్కువగా ఉన్నాయి. తృణధాన్యాల ధరలు సమీప కాలంలో తగ్గే అవకాశం లేదు. కూరగాయలు, నూనెల ధరలు రెండంకెల స్థాయిలో పెరుగుదలను కొనసాగిస్తాయి. మరోవైపు హోల్‌సేల్ ధరల సూచి కూడా పైపైకే వెడుతోంది. టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 1.26 శాతానికి పెరిగింది. వాణిజ్య మంత్రిత్వశాఖ గణాంకాల ప్రకారం 13 నెలల్లో ఇదే అత్యధికం. ఈ నివేదిక ప్రకారం ఉల్లిపాయలు, ఆలుగడ్డల ధరలు కూడా రానున్న రోజుల్లో మరింత పెరగనున్నాయి. కీలకమైన ఈ అంశాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి మోడీ ప్రభుత్వం తన పాలనా కాలమంతా ఎన్నో టక్కుటమార విద్యలను ప్రదర్శించింది. ఎన్నికల సమయంలో ఆ జిత్తులు పనిచేయలేదని, ప్రజలు తమ నిత్య జీవిత అనుభవం నుండే స్పందిస్తున్నారన్న సంకేతాలు దేశవ్యాప్తంగా వస్తున్నాయి. కార్పొరేట్ అనుకూల విధానాల నుండి ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాల వైపు దేశాన్ని మళ్లించడమే ధరాఘాతానికి శాశ్వత పరిష్కారం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# జేసీ ప్రభాకర్ రెడ్డికి తీవ్ర అస్వస్థత...



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పూర్తయినప్పటికీ.. పోలింగ్ బూత్ బయట సాగుతున్న సమరం మాత్రం ముగియడం లేదు. పోలింగ్ ముగిసి మూడో రోజు అవుతున్నా ఇంకా పలుచోట్ల తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొనే ఉంది. మరికొన్ని చోట్ల హౌస్ అరెస్టులు, 144 సెక్షన్లు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు.ఇందులో భాగంగా టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. తాడిపత్రిలో టియర్ గ్యాస్ ఎఫెక్ట్ వల్లే ఆయన అనారోగ్యానికి గురయ్యారని తెలుస్తుంది. ఆందోళనకారులను చెదరగొట్టడంలో భాగంగా మంగళవారం కాంచన ఆసుపత్రి సమీపంలో పోలీసులు టీయర్ గ్యాస్ ప్రయోగించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి సమీపంలోనే టియర్ గ్యాస్ పడిందని అంటున్నారు. దీంతో టియర్ గ్యాస్ ఎఫెక్ట్ తో జేసీ లంగ్స్ ఇన్ఫెక్షన్ కు గురవ్వగా.. ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు. అసలేం జరిగింది...? ఏపీలో పోలింగ్ సమయంలో మొదలైన ఉద్రిక్తతలు.. మూడో రోజు వచ్చినా ఆగడం లేదు. ఇందులో భాగంగా మంగళవారం అనంతపురం జిల్లా తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ నేతలు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఈ క్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇంటివైపు వేలాది మంది టీడీపీ కార్యకర్తలతో బయలుదేరారు జేసీ. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. అయినప్పటికీ జేసీ ముందుకు సాగడంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో తాడిపత్రిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆ టియర్ గ్యాస్ ఎఫెక్ట్ తోనే జేసీ అనారోగ్యానికి పాల్పడి చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు!!

# సీఎస్ జవహర్‌రెడ్డితో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా సమావేశం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో పోలింగ్ తర్వాత పలు చోట్ల చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు సమన్లు జారీ చేసింది. ఏపీలో పోలింగ్ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని కోరింది. దీంతో సచివాలయంలో సీఎస్ జవహర్‌రెడ్డితో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా బుధవారం అత్యవసరంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో డీజీపీతో పాటు ఇంటెలిజెన్స్ ఏడీజీ కుమార్ విశ్వజిత్ కూడా పాల్గొన్నారు. కాగా, సీఎస్, డీజీపీ గురువారం ఢిల్లీకి వెళ్లనున్నారని తెలుస్తోంది. పోలింగ్ తర్వాత రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ఈసీకి వివరించనున్నారు.

## ఏపీలో 81.86 శాతం పోలింగ్..

(మొదటిపేజీ తరువాయి)

శాతం పెరిగింది. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం.. 81.86శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఇది పోస్టల్ బ్యాలెట్‌తో కలిపా.. విడిగానా అన్నది క్లారిటీ లేదంటున్నారు. 2019లో పోలింగ్ 79.88 శాతంతో పోలిస్తే ఈసారి లెక్క పెరిగింది. ఎన్నికల సంఘం లెక్కలపై పూర్తి స్థాయిలో క్లారిటీ రావాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లెక్క తేలింది. ఎన్నికల సంఘం అధికారికంగా పోలింగ్ శాతాన్ని ప్రకటించింది.. ఈసారి పోలింగ్ శాతం 81.86గా ఈసీ డిక్లేర్ చేసింది. ఈ మేరకు ఈసీ అధికారిక ఎక్స్ అకౌంట్ నుంచి ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో 2014లో 78.90శాతం పోలింగ్ నమోదు కాగా.. 2019లో 79.80శాతం పోలింగ్ నమోదైంది. అంటే ఈసారి పోలింగ్ శాతం పెరిగినట్లు లెక్క.. 2019 ఎన్నికలతో పోలిస్తే 1.5శాతం వరకు పెరిగినట్లు చెప్పారు.

ఏపీలో పోలింగ్ కొన్ని జిల్లాల్లో సోమవారం అర్ధరాత్రి దాటాక 2 గంటల వరకూ జరిగింది. మంగళవారం రోజు ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా కూడా 81శాతం వరకు పోలింగ్ నమోదువుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. అందుకు తగినట్లుగానే 81.86శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ కలిపి లెక్క చెప్పిందా.. లేకుండా చెప్పిందా అన్నది పూర్తిస్థాయిలో క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. పోస్టల్ బ్యాలెట్ లేకుండా అయితే మరో 1శాతం ఓటింగ్ పెరిగే అవకాశం ఉందంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,14,01,887 మంది ఓటర్లు ఉన్నారు.. వీరిలో 4లక్షల 44వేల 218 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. 2019 ఎన్నికల్లో గమనిస్తే పోస్టల్ బ్యాలట్ ద్వారా 2,95,003 మంది మాత్రమే ఓటుహక్కు వినియోగించుకున్నారు. అంటే 2024 ఎన్నికల్లో అదనంగా 1,49,215 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేశారని లెక్కలు చెబుతున్నాయి.

ప్రాథమికంగా అందిన సమాచారం, అంచనాల ప్రకారం.. 10 జిల్లాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు చెబుతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అత్యధికంగా 83.19శాతం, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 63.19శాతం పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. 14 జిల్లాల్లో 75-79.41శాతం మధ్య పోలింగ్ నమోదైనట్లు చెబుతున్నారు. ఇక మిగిలిన రెండు జిల్లాల్లోనే 63-66% మధ్య ఓటింగ్ ఉందంటున్నారు. ఇదిలా ఉంటే కర్నూలు జిల్లాలోని ఆలూరు మండలం కురవళ్లిలో ఉన్న 109 పోలింగ్ కేంద్రంలో వందశాతం పోలింగ్ నమోదుకావడం విశేషం. అయితే రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91శాతం పోలింగ్ నమోదైంది.

ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలవారీగా లెక్కలు ఇలా ఉన్నాయి.. ఎన్నికల సంఘం జిల్లాలవారీగా పోలింగ్ శాతాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉందని గమనించాలి.. ఎన్నికల సంఘం అధికారికంగా లెక్కల్ని ప్రకటించాల్సి ఉంది.

## పిండానికీ జీవించే హక్కు ఉంటుంది..

(మొదటిపేజీ తరువాయి)

న్యాయవాది కోర్టుకు విన్నవించారు. బాధితురాలు నీట్ పరీక్షకు హాజరవుతుందని అన్నారు. అందుకే ఆమె తరచు తరగతులు వినేందుకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీని వల్ల ఆమె సమాజంలో తిరగలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె పరిస్థితిని అర్థం చేసుకుని గర్భ స్రావానికి అనుమతి ఇవ్వాలని కోరినా ఫలితం లేకుండా పోయింది. భ్రూణహత్య చట్టానికి విరుద్ధం. అందుకే ఆమె కడుపులో పెరుగుతున్న పిండంను చంపే హక్కు ఆమెకు లేదు. దీంతో ఆమె పిండాన్ని మోయాల్సిందే. బిడ్డను కనాల్సిందే. ఇందులో ఎలాంటి సందేహాలు లేవని తేల్చింది. ఈ పరిస్థితుల్లో గర్భస్త పిండాన్ని తొలగిస్తే ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఈనేపథ్యంలో ఆమె బిడ్డను కనే వరకు ఆగాలని సూచించింది. కోర్టు తీర్పును శిరసావహించాల్సిందే. ఎన్ని కష్టాలున్నా బిడ్డ పుట్టే వరకు వేచి ఉండాల్సిందే. సమాజం కోసం కాకపోయినా ఆమె ఆరోగ్య రీత్యా అది మంచిది కాదని తేల్చింది. గర్భస్త శిశువుకు కూడా బతికే హక్కు ఉందని మరోమారు ఉద్ఘాటించింది.

## ఓటమి భయంతో ప్లాన్‌బిని ప్రవేశ పెట్టిన జగన్ రెడ్డి..

(మొదటిపేజీ తరువాయి)

పోలింగ్ బూత్ లలోకి రాకుండా చేయడానికి కుట్ర పన్నారు. రాక్షస పాలనను తరిమి కొట్టడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. ప్రజా పరిపాలనకు తెచ్చుకునేందుకు సిద్ధం అయ్యారు. అందుకే వైసీపీ నేతలు ప్రలోభ పెట్టినా, భయపెట్టినా, కర్రలతో కొట్టినా జనం భయపడలేదు. రాష్ట్రంలో ఇంత అరాచకం జరుగుతుంటే పోలీసు వ్యవస్థ ఉందా అన్న సందేహం వస్తుంది. విధ్వంసం సృష్టిస్తున్న పిన్నెల్లి సోదరులను ఎందుకు అరెస్ట్ చేయలేదు. కర్రలు, రాడ్లు, బీరు సీసాలతో దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూడటం దారుణం. వైసీపీ నేతలకు జీ హుజూర్ అనడం పోలీసు వ్యవస్థకే అవమానం. చట్టాన్ని, ధర్మాన్ని కాపాడాల్సిన పోలీసులు సినిమాల్లో పోలీసులుగా కళ్లప్పగించి చూడటం సిగ్గుచేటు. చెవిరెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. ఆక్రోసం కట్టలు తెంచుకుని దుర్మార్గానికి తెరలేపారు. పులవర్తి నానిని చంపడానికి ప్రయత్నం చేశారు.

పేరు మాత్రమే పెద్దారెడ్డి అతను బుద్ధిలేని రెడ్డి. పెద్దారెడ్డికి మానవత్వంలేదు. డీఎస్పీ చైతన్య రాష్ట్రంలోనే పనికిమాలిన పోలీసు ఆఫీసర్. అరాచకం చేస్తున్న పెద్దారెడ్డి చుట్టూ ఎస్కార్ట్ లా తిరుగుతున్నాడు. విధ్వంసం చేస్తుంటే మెడపట్టి స్టేషన్ లో వేయకుండా కాపలా కాయడం దారుణం. 25 నియోజకవర్గాల్లో వైసీపీ మూకలు విధ్వంసం సృష్టించారు.119 సంఘటనలు జరిగాయి. దీనిపై గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేస్తాం. మాచర్ల కు వెళ్లి టీడీపీ నేతలకు భరోసా కల్పిస్తాం. ఇంకా కొంత మంది పోలీసులు జగన్ కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. వారు ఇకనైనా మారాలి లేదంటే మూల్యం చెల్లించుకోక తపదు. మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ.. ఐదేళ్ల హింసా రాజకీయంతో రాష్ట్రంలో రౌడీలు, గుండాలను జగన్ రెడ్డి పెంచి పోసించాడు. జగన్ రెడ్డి ఓడి పోతే శాశ్వతంగా జైలుకు పోవడ ఖాయమని.. జగన్ రెడ్డి భయపడుతున్నాడు. అందుకే టీడీపీకి ఓట్లు వేసిన గ్రామాలు, టీడీపీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు. మాచర్లలో జరిగిన దాడే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. ముందుగానే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేసినా..ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తెలంగాణ నుండి గుండాలు రౌడీలను తీసుకు వచ్చి కారంపూడిలో 3 గంటల పాడు భీభత్సం సృష్టించారు. ఎమ్మెల్యే సోదరుడు వెంకటరామిరెడ్డి దీనికి నాయకత్వం వహించాడు. చంద్రగిరిలో పులపర్తి నానిపై హత్యాయత్నం చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆద్వర్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై దాడి చేశారు. ఎన్నికలను కూనీ చేసి హింసా రాజకీయాలకు పాల్పడ్డారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు ఖండించారు. ఎప్పుడులేని విధంగా రాక్షస పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు ఉత్సాహం చూపించారు. జగన్ రెడ్డికి జైలు గుర్తుకు వస్తుంది. లండన్ పారిపోవడానికి సిద్ధం అయ్యాడు. లండన్ లో కూర్చుని రాష్ట్రాన్ని రావణకాష్టం చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు. గతంలో కూడా లండన్ లో ఉండి చంద్రబాబును అరెస్ట్ చేయించాడు. దీన్ని ప్రజలు గమనించాలి. సీఎస్ జవహర్ రెడ్డి వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నాడు. నాలుగు నెలల ముందు బటన్ నొక్కి ఎన్నికల ముందు డబ్బులు రిజీల్ చేయాలని నానాయాగి చేశారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల తరువాత రిలీజ్ చేయమంటే రిజీల్ చేయకుండా వారి కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్ లు దండుకోవాలని చూస్తున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ నేతల కుట్రలు కుయుక్తులను అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కాదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అనంద్ బాబు సూచించారు. టీడీపీ ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధిపై టీడీపీ దృష్టిసారిస్తుందని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు. అందుకోసం భారీగా ఓట్లు వేసి పోలింగ్ శాతాన్ని పెంచారు. కాని అభివృద్ధితోపాటు వ్యవస్థలను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఏపీలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉంది. రాష్ట్రంలో 14 నియోజకవర్గాలు సమస్యాత్మక నియోజకవర్గాలని ముందే గుర్తించారు. అందులో నాలుగు నియోజకవర్గాలు పల్నాడులో ఉన్నాయి. గత ఐదేళ్లు డీజీపీ అనే వ్యక్తి తన పదవిలో ఉన్నాడే కాని డీజీపీ పనిచేయలేదు. ఆ పని అంతా వైసీపీ సలహాదారులే చేశారు. పైనుండి కింద వరకు పోలీసు వ్యవస్థ కుళ్లిపోయింది. ఎస్పీ ఫోన్ చేసి చెప్పినా కూడా కింద అధికారులు స్పందించడంలేదు. సీఐలు, ఎస్సైలు ఎవరూ పట్టించుకోలేదు. తలలు పగిలినా, రక్తం కారినా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. సలహదారులతో వ్యవస్థలను నడిపితే ఏవిధంగా ఉంటుందో ఈ విధ్వంసమే నిదర్శనం. గురజాల నియోజకవర్గం మాదెన్నపాడులో వ్యక్తిని దారుణంగా చంపారు. ఇప్పటికైనా పోలీసులు త్వరగా స్పందించాలి. దాడులపై ఉక్కుపాదంతో అణిచివేయాలి. టీడీపీ నేతలు సమన్వయం పాటించాలి. విధ్వాంసానికి దూరంగా ఉండాలి. జంగా కృష్ణ మూర్తి మాట్లాడుతూ..వైసీపీ నేతలు ఏవిధంగా వ్యవస్థలను ప్రభావం చేస్తున్నారో ఈ ఎన్నికలే నిదర్శనం. పై అధికారులు సూచనలు ఇస్తున్నా... వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు చూస్తూ ఉండిపోయారు. విధ్వంసం సృష్టిస్తున్నా పట్టించుకోవడంలేదు. పల్నాడు ప్రాంతంలో అనిల్ కుమార్ యాదవ్ విధ్వంస రాజకీయానికి తెరలేపాడు. గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. రాజకీయ స్వార్థం కోసం ప్రజల జీవితాలతో అనిల్ కుమార్ యాదవ్ ఆడుకుంటున్నాడు. జగన్ రెడ్డి అవినీతి అక్రమాలు, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉండాలన్న జగన్ కల కలగానే మిగిలిపోతుంది. నిరాశ నిస్పృహతో దాడులకు తెగబడ్డారు. పోలీసులు వ్యవస్థలో ప్రక్షాళన జరగాలి. వైసీపీకి తొత్తులుగా మారి రాష్ట్రంలో రక్తపాతం జరుగుతున్న పట్టించుకోని పోలీసులను మార్చాలి. రాష్ట్రాన్నిరక్షించుకోవాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోవాలి. టీడీపీ కార్యకర్తలు సమన్వయ్యం పాటించాలి. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. పెద్ద ఎత్తున పోలింగ్ జరగడంతో నిరాశ నిస్పృహతో సజ్జల డైరెక్షన్ లో రాష్ట్రంలో విధ్వంస కాండ జరిగింది. బరితెగించిన వైసీపీ మూకల రక్తదాహానికి అమాయకులు బలి అవుతున్నారు. పవిత్రమైన తిరుపతిలో పులవర్తి నానిపై హత్యాయత్నం చేశారు. నాని గన్ మ్యాన్ ప్రాణాలు తెగించి కాపాడకుంటే పులవర్తి నేడు ప్రాణాలతో ఉండేవారు కాదు. సమస్యాత్మక ప్రాంతాలు అని తెలిసినా.. అనేక సార్లు ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసినా ఎలక్షన్ కమిషన్ పట్టించుకోవడంలేదు. తీసేసిన కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు తాడేపల్లి కొంపలో కూర్చుని, ఆంజనేయులు, రాణాలాంటి అధికారులు సజ్జల, జగన్ రెడ్డిల డైరెక్షన్ లలో అమాయకులైన కార్యకర్తలను బలిచేస్తున్నారు. ఓటమి భయంతో జగన్ రెడ్డి రెచ్చగొట్టే కార్యక్రమాలకు తెరలేపాడు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒంగోలులో కూర్చుని కొడుకుతో పులవర్తి నానిపై దాడిచేయించాడు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి. పోలీసులను సమస్యాత్మక ప్రాంతలకు పంపించి ఇటువంటి అరాచక ఘటనలు జరగకుండా నియంత్రించాలి. ఈఘటనలపై గవర్నర్ కలిసి ఫిర్యాదు చేస్తాం. బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తామని దేవినేని తెలిపారు.

## నేడు మహారాష్ట్రకు చంద్రబాబు..

(మొదటిపేజీ తరువాయి)

సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం షిర్డీ చేరుకుని సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుంటారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే తిరుమల శ్రీవారి ఆలయాన్ని దర్శించుకున్న చంద్రబాబు ఆ తర్వాత మోదీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వారణాసి వెళ్లారు. రేపు మహారాష్ట్ర వెళ్తున్నారు. కాగా, ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు తమదేనని ధీమాగా ఉన్న చంద్రబాబు ఆలయాల సందర్శనలో బిజీబిజీగా గడుపుతున్నారు.

## కాటన్ దొర సేవలు చిరస్మణీయం

### ఘనంగా జయంతి....



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ ప్రాంతానికి దివంగత సర్ ఆర్థర్ కాటన్ దొర చేసిన సేవలు చిరస్మణీయమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్న బాబు పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల రైతుల పాలిట అపర భగీరథుడు సర్ ఆర్డర్ కాటన్ దొర జయంతి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మండపేట మండలం కేశవరంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అర్ బి కే చైర్మన్ అన్నందేవుల చంద్రరావు, సొసైటీ చైర్మన్ ముక్కపాటి శ్రీనివాస్, ఎంపీటీసి సభ్యులు అన్నందేవుల కృష్ణ, ఆదర్శ రైతులు సలాది శివ, కూసు బాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసి తుపాకుల ప్రసన్నకుమార్, నాయకులు రాయపాటి సత్యనారాయణ, కూసు అమ్మన్న అన్నందేవుల శంకరరావు, బందెల సాయిరామ్, అబ్బిరెడ్డి వీర్రాజు, చిరుకూరి సుబ్రహ్మణ్యం, చల్ల సూర్యనారాయణ, నరమామిడి రామకృష్ణ, చంద్రమళ్ళ రెడ్డియ్య రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు




**సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల సిపిఐ ఎంఎల్ కార్యాలయంలో పలివెల మాట్లాడుతూ రాజానగరం నియోజక వర్గ ప్రజలు అందరూ స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారని, తమ భవిష్యత్తు కోసం మంచి ప్రభుత్వం ఏర్పడబోతుందని, పేద బడుగు బలహీన వర్గాల బాగుకోసం నియోజవర్గంలో అన్ని విధాలుగా మంచివాడు అయినా ఆపదలో ముందుండే వ్యక్తి సాయం చేసే వ్యక్తి అనేక దేవాలయాలను నిర్మించిన వ్యక్తి బత్తుల బలరామకృష్ణ అఖండ మెజారిటీతో గెలవబోతున్నారని నియోజవర్గ ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయని వచ్చేది మంచి ప్రభుత్వమేనని అన్నారు . దీనికి సహకరించిన ఓటర్లకు సంఘ సభ్యులకు ఎన్డీఏ కూటమి సభ్యులకు పలివెల ధన్యవాదాలు తెలిపారు.

## రమణయ్యపేట పిఠాపురం మెయిన్ రోడ్డు లో అక్రమ కట్టడాలు

### ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి దవులూరి రమణ



**కాకినాడ రూరల్,విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక రమణయ్యపేట పిఠాపురం రోడ్ లో ఉన్న ఏపీఎస్పీ సీవైఎఫ్ మూర్తి రాజు చర్చికి ఎదురుగా బాపన్న దొర కాలనీ రోడ్ నెంబర్ ఒకటికి చేర్చి ఉన్న ఆక్రమణ స్థలంలో కొందరు బినామీ వ్యక్తులు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా మమ్మల్ని ఎవరు అడుగుతారు లే అని సందట్లో సడే మియా గా పూరి పాకలు పీకేసి అక్రమంగా సిమెంట్ కాంక్రీట్ స్తంభాలతో కట్టడాలు మొదలుపెట్టారు. ఇప్పటికే గజం స్థలం వేలాది రూపాయలు పలుకుతున్న బాపన్న దొర కాలనీ రోడ్ నెంబర్ ఒకటికి చేర్చి ఉన్న ఒక స్థలంలో యదేచ్చిగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీనిపై రమణయ్యపేట పంచాయతీ కార్యదర్శి దవులూరి రమణకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఈవో అక్రమ కట్టడాలను పంచాయతీ సిబ్బందితో నిలుపుదల చేశారు. దీనిపై స్థానికులు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రత్తిపాడు ఎన్నికల ఒక్కరోజు ప్రభుత్వ ఖర్చు రూ. 25,000,00

- **నియోజకవర్గంలో మొత్తం 227 ఎన్నికల కేంద్రాలు**
- **ఒక్కో ఎన్నికల కేంద్రానికి రూ. 11,000 విడుదల**
- **227 కేంద్రాలకు రూ. 24,97,000 ముందస్తు విడుదల**
- **గ్రేడ్ 1 వీఆర్వోలకే ఊరి మొత్తం నిధుల విడుదల**
- **బీఎల్ఓలైన గ్రేడ్ 2 వీఆర్వోలు, కార్యదర్శులకు నిల్**
- **జిల్లా మొత్తం మీద ఒక్క ప్రత్తిపాడుకే ఈ వ్యత్యాసం**
- **నియోజకవర్గంలో మొత్తం 2,17,227 మంది ఓటర్లు**
- **సగటున ఒక్కో ఓటరు తలసరికి రూ. 11.50 ఖర్చు**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

ఎన్నికలు అంటే ప్రభుత్వానికి విపరీతమైన ఖర్చు. ఎన్నికల్లో ప్రతీ పనీ కూడా పైసలతోనే ముడిపడి ఉంటుంది. ఇటువంటి ఖరీదైన ఎన్నికలను నిర్వహించడానికి భారత ఎన్నికల సంఘం, రాష్ట్రాల ఎన్నికల సంఘాలు కగాని ఏవిధమైన ఉచిత సేవలను ఉపయోగించుకోవు. ఎన్నికల నిర్వహణా వ్యయాన్ని ప్రభుత్వ కోశాగారం నుంచే ప్రభుత్వం కేటాయించి ఎన్నికల సంఘానికి సమకూరుస్తుంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాల వ్యయం చిన్న రాష్ట్రాల బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది. 1952 నుంచి 2019 లోక్‌సభ ఎన్నికల వ్యయం దాదాపు 900 రెట్లు పెరిగింది. 2014 లోక్ సభ ఎన్నికల్లో రూ. 3,870.3 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటి వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రూ. 17,930 కోట్లకు పైగా ఖర్చు చేశారు. 2024లో ఇది మరింత పెరిగిందని అంచనా. ఈ ఎన్నికల వ్యయం రూ. 15,000 కోట్లు దాటవచ్చనే అంచనాలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల ప్రక్రియలో ఒక ఓటరుపై ప్రభుత్వం ప్రత్యక్షంగా ఎంత వ్యయం చేస్తున్నదో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు శాసనసభ నియోజకవర్గంలో మే 13 ఓటింగు నాటి ఒక్క రోజు ఎన్నికల ప్రభుత్వ వ్యయాన్ని మాత్రమే తీసుకుంటే అధికారిక లెక్కల ప్రకారం రూ. 3,000 లు తక్కవ గాని మొత్తం మీద రూ. 25,000,00 వ్యయం అయ్యింది. ఈ నియోజకవర్గంలోని ఏలేశ్వరం నగర పంచాయతీ, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని మొత్తం 84 గ్రామాల్లో 227 ఎన్నికల కేంద్రాల పరిధిలో పాత, కొత్త కలపి మొత్తం 2,17,267 మంది ఓటర్లు నమోదు అయ్యారు. వీరిలో పురుషులు 1,07,189 మంది, మహిళలు 1,10,057 మంది, ఇతర ఓటర్లు 21 మంది ఉన్నారు. వీరి కోసం ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సజావుగా సద్వినియోగం చేసుకునేందుకు 227 ఎన్నికల కేంద్రాలకూ ఓట్ల నమోదుకు అవసరమైనంత మంది ప్రభుత్వ సిబ్బందిని వినియోగించారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొత్తం 227 ఎన్నికల కేంద్రాలకు గాను ఒక్కో కేంద్రానికి రూ. 11,000 ల చొప్పున మొత్తం రూ. 24,97,000 లను 13 నాటి పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల నిర్వహణా వ్యయం నిమిత్తం ప్రభుత్వం ముందస్తుగానే విడుదల చేసింది. ఒక్కో పోలింగ్ కేంద్రానికి కేటాయించిన మొత్తం సొమ్ములు రూ. 11,000 లనూ రెండు విడతలుగా ఒక పద్దుగా రూ. 8,000, రెండో పద్దుగా రూ. 3,000 చొప్పున నగదు రూపంలో నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని బూత్ లెవల్ ఆఫీసర్లైన గ్రేడ్ 1 వీఆర్వోలకు మాత్రమే వారి చేతికి నేరుగా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎన్నికల అధికారి ఎ.శ్రీనివాసరావు అందించారు. నియోజకవర్గంలో మొత్తం 2,17,227 మంది ఓటర్లు ఉండగా సగటున ఒక్కో ఓటరుకి తలసరి రూ. 11.50 లను ప్రభుత్వం వ్యయం చేసినట్లు అయ్యింది.



**ప్రత్తిపాడుకే నిధులు ఇలా ఎలా....?**

కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ఖర్చుల నిమిత్తం నిధుల విడుదలలో రెండు విధానాలను అవలంబించినట్టు వెల్లడైంది. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల విధులను నిర్వహించిన బూత్ లెవెల్ ఆఫీసర్లైన వీఆర్వోలు, వార్డు, సచివాలయాల కార్యదర్శులకు ఎవరికి వారికే నేరుగా నిధులను విడుదల చేసారు. ఐతే ఇందుకు భిన్నంగా ఒక్క ప్రత్తిపాడు నియోజకవర్గంలో మాత్రమే సచివాలయాల కార్యదర్శులను పూర్తిగా విస్మరించి / మినహాయించి కేవలం గ్రేడ్ 1 వీఆర్వోలకు మాత్రమే సొమ్ములను బదలాయించారు. బిఎల్ఓలుగా ఉన్న గ్రేడ్ 2 వీఆర్వలకు కూడా సొమ్ములను అప్పగించలేదు. గ్రేడ్ 2 వీఆర్వోలు కొత్తగా నియమితులు అయ్యారని, వీరికి ఎన్నికల నిర్వహణా వ్యయ వినియోగంలో అనుభవం శూన్యం కారణంగానే వీరి చేతులకు నిధులివ్వలేదని చెబుతున్నారు. మరో ఎంతో అనుభవం, ఎన్నో ఎన్నికల్లో పాల్గొన్న అపార అనుభవం ఉన్న గ్రేడ్ 1 కార్యదర్శులకు మాత్రం ఎందుకు ఇవ్వలేదు.... అలాగే కాకినాడ జిల్లా అంతా ఒక ఎత్తు అయితే ఒక్క ప్రత్తిపాడు నియోజకవర్గం విషయంలోనే ఎందుకు భిన్నంగా నిధులను విడుదల చేసారనే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పేందుకు అధికారులకు ఇంకా వ్యవధి లభించలేదు.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

- **ముమ్మిడివరం, రామచంద్రపురం నియోజకవర్గాల్లో కూటమిదే విజయం**
- **ఎన్నికల కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమవుతుందని ప్రజలు నమ్మి టీడీపీ, జనసేన బీజేపీ పార్టీల కూటమికి ఓట్లు వేయడం జరిగిందని, అలాగే ముమ్మిడివరం నియోజకవర్గం టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు, రామచంద్రపురం నియోజకవర్గం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ల గెలుపు ఖాయమని టీడీపీ కాకినాడ రూరల్ ఎన్నికల కోఆర్డినేటర్ నలుకుర్తి వెంకటేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని మురముళ్ళ గ్రామంలో ముమ్మిడివరం నియోజకవర్గం టీడీపీ కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు, రామచంద్రపురం నియోజకవర్గం టిడిపి కూటమి అసెంబ్లీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ లను వారి స్వగృహాల్లో కాకినాడ రూరల్ ఎన్నికల కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు విడివిడిగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి దుశ్సాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు పడుతున్నా బాధలు, వైసీపీ అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి కోరుకుంటూన్నారన్నారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రజలు తమ మద్దతు ఇచ్చారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే నాయకుడు ఒక్క చంద్రబాబు నాయుడే అని పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయని, కూటమి సూపర్ సిక్స్ పథకాల వలన ప్రజలకు కలిగే ప్రయోజనం అందరూ గమనించారని, నమ్మిన ప్రజలంతా ఏకపక్షంగా కూటమికి ఓటు వేయడం జరిగిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల వ్యతిరేకత, అరాచక పాలన కారణంగా సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో కచ్చితంగా కూటమిదే విజయం అని ఎన్నికల కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. బిక్కిన సత్తిబాబు, కొప్పిశెట్టి నాగబాబు, కొప్పిశెట్టి సాయి, దమ్ము నూకరాజు, మల్లంపల్లి నారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# మళ్లీ సీఎం జగన్ ను ప్రజాసంక్షేమమే గెలిపిస్తుంది




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

మే13న రాష్ట్రంలో జరిగిన ఎన్నికల కురుక్షేత్ర హోరాహోరి పోరాటంలో ముఖ్యంగా మహిళలు,వృద్ధులు , వికలాంగులు, అంధులు, ట్రాన్స్ జెండర్స్ మరియు అన్ని వర్గాల ప్రజలు కర్తవ్యంగా భావించి తరలివచ్చి వైఎస్సార్ సీపీకి విజయం చేకూర్చాలని భావనతో ఓట్లు వేశారని ,వారందరికీ ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తు . టిడిపి, జనసేన, బిజెపి ఎన్ని అబద్దాలతో ఎన్ని పథకాలు రచించిన ఎన్ని కుట్రలు చేసి అవాస్తవాలను ప్రజల్లోకి నూరి పోసేందుకు వారి కార్యకర్తల ద్వారా ప్రజలందరినీ వారి అబద్ధపూ మాటలతో ముప్పతిప్పలు పెట్టి ప్రజలు నిర్ణయాలను మార్చాలని చూశారు కానీ, విజ్ఞులైన ప్రజలు వైయస్సార్సీపి పార్టీ పట్ల విధేయులై ప్రజలు అన్ని విన్నారే తప్పితే కూటమి వర్గముల మాటలు నమ్మలేదు, చివరికి వైఎస్సార్సీపీ మాత్రమే వాస్తవమైన పరిపాలన అందించినది సాధ్యమైన మేనిఫెస్టో అని నమ్మి ప్రజలకు అందజేసి సేవలు గుర్తు చేసుకుని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి కి తిరిగి పట్టం కట్టాలని ప్రజలందరూ మంచి దృఢమైన ఆలోచనతో వారి ఓటింగ్ తో కూటమికి బుద్ధి చెప్పారని ,గతంలో ఎప్పుడు ఇంత పోలింగ్ నమోదు కాలేదు పెరిగిన పోలింగ్ శాతం వైయస్సార్సీపీకి రుణం తీర్చుకోవాలని కృతజ్ఞత తో ప్రజలు ఇచ్చిన తీర్పుగా భావిస్తున్నా ఎన్నికల పోలింగ్ పరిశీలిస్తున్నప్పుడు ప్రజల నాడి ,మాట సంక్షేమ పథకాలు ఇచ్చి వారి కుటుంబాల్లో వెలుగును నింపిన సీఎం జగన్ ని దీవించి మరల ముఖ్యమంత్రి గా రావాలని ప్రజల్లో ఆకాంక్ష మాత్రం స్పష్టంగా కనిపించింది. మళ్లీ రాబోయేది వైయస్సార్సీపి ప్రభుత్వం సీఎంగా ప్రజా సంక్షేమం అందజేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి తెలియజేస్తూ ప్రమాణ స్వీకారం వైజాగ్ లోనే ఉంటుందని,క్రితం కన్నా కూడా ఈసారి అత్యధిక జనాభా మధ్యన ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారని విజయోత్సవ వేడుకలు అన్ని దగ్గర్లో ఘనంగా ఉంటాయని తెలియజేస్తున్నాము.ప్రజలందరూ నమ్మి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు ఎప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అందరికి అండగా ఉంటదని కార్యకర్తలు అందరికీ కూడా అండగా ఉంటుందని తెలియజేస్తున్నాను.ప్రశాంతంగా ఓటింగ్ జరిగేందుకు సహకరించిన ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతినిధులు, పోలీస్ అధికారులు మరియు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని స్టేట్ డైరెక్టర్ , ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మరియు వైయస్సార్ సిపి రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పొత్తు ధర్మాన్ని పాటించిన మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్తిబాబు దంపతులు: కూటమి నేతలు

- **టీడీపీ కూటమికి మద్దతు తెలిపిన ఓటర్లకు కృతజ్ఞతలు**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి దంపతులు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పొత్తు ధర్మాన్ని నూటికి నూరు శాతం పాటించారని, వారు చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోతాదని జనసేన,బీజేపీ కూటమి నేతలు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని కాకినాడ రూరల్, కరప మండలానికి చెందిన పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు వలసపాకలలోని వారి నివాసంలో 'పిల్లి' దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా తనతో కలిసి నడిచి, కూటమి అభ్యర్థి పంతం నానాజీ విజయం సాదించాలని ఆకాంక్షించి ప్రతి నిత్యం కష్టపడిన, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతోపాటు టీడీపీ కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ పిల్లి సత్తిబాబు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు కూటమి అభ్యర్థి పంతం నానాజీకి సీటు కేటాయించినప్పటి నుండి ఎన్నికల పోలింగ్ రోజు వరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు తమ శ్రేణులతో కలిసి ఏంతో కష్టించి కూటమి అభ్యర్థి పంతం విజయానికి బాటలు వేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రూరల్, కరప మండలాల కూటమినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సుప్రమాద ఘటనపై హెూం మంత్రి తానేటి వనిత తీవ్ర దిగ్భ్రాంతి

**యర్నగూడెం,విశ్వం వాయిస్ దినపత్రిక:**




పల్నాడు జిల్లా చిలకలూరి పేట వద్ద బస్సు ప్రమాదంలో ఆరుగురు మరణించిన ఘటనపై హెూం మంత్రి తానేటి వనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు హెూంమంత్రి ప్రగాడ సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మేరకు యర్నగూడెంలోని హెూం మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. చిలకలూరి పేట సమీపం లోని పసుమర్రు వద్ద హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు , టిప్పర్ లారీ ఢీకొట్టడంతో మృతి చెందారన్న వార్త తెలియగానే తన మనసును కలిచి వేసిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# జీ తెలుగు 19వ వార్షికోత్సవ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ సందడి

- **మే 19 న ఆదివారం జీతెలుగులో సాయంత్రం 6.గంటలకు**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

2023 తెలుగు టెలివిజన్ పరిశ్రమలో ప్రేక్షకులకు వినోదం పంచుతూ అగ్రగామిగా నిలుస్తున్న ఛానళ్లలో ఒకటి జీ తెలుగు. ఆసక్తికరమైన కథలతో, ఆకట్టుకునే కథనాలతో సాగుతున్న సీరియల్స్తో పాటు భిన్నమైన కాన్సెప్టతో రూపొందుతున్న రియాలిటీ షోలు, ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు ఎనలేని వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 19వ సంవత్సరాలు పూర్తి చేసుకుంది. సరికొత్త కార్యక్రమాలతో అన్ని వయసుల ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా సాగుతున్న జీ తెలుగు 19 వసంతాల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు టెలివిజన్ చరిత్రలో నూతన ఒరవడి సృష్టిస్తూ విజయపథంలో సాగుతున్న జీ తెలుగు19వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం మే 19న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే! తెలుగు ప్రేక్షకుల నుంచి అశేష ఆదరణ పొందుతూ విజయపథాన కొనసాగుతున్న జీ తెలుగు 19వ వార్షికోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారు. జీ తెలుగు 19 ఏళ్ల ప్రయాణం గురించి యాంకర్లు రవి, సిరి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సరదాగా సాగిన ఈవేడుకలో జూనియర్-సీనియర్ల మధ్య జరిగిన పోటీ ఆద్యంతం అలరిస్తుంది. సీనియర్ జట్టుకి జయప్రద, జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించారు. ఈ ఇద్దరి గ్రాండ్ ఎంట్రీతో ఘనంగా మొదలైన పోటీడ్రామా జూనియర్స్ అంత్యాక్షరి స్కిట్, 1980, 1990 దశకాల్లోని హీరో హీరోయిన్ల గెటప్లతో సాగిన ప్రదర్శనలతో ఆసక్తికరంగా సాగింది. టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ సర్ప్రైజ్ ఎంట్రీ జూనియర్ టీమ్లో మరింత ఉత్సాహం నింపింది. ఈవేదికపై డ్రామా జూనియర్స్ పిల్లల అద్భుత ప్రదర్శనతో కె.విశ్వనాథ్, చంద్రమోహన్, శరత్ బాబు వంటి తెలుగు సినిమా దిగ్గజ కళాకారులకు నివాళులు అర్పించారు. అనంతరం నటి జయప్రద, రమ్యకృష్ణ వారితో తమ వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకోవడంతో పాటు సినీపరిశ్రమలో వారు పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. సరదా సాయంకాలాన్ని మరింత వినోదంగా మారుస్తూ జూనియర్స్, సీనియర్స్ బృందం తల్లీ కొడుకులు, అక్కా చెల్లెళ్ల బంధాలను ప్రతిబింబించే అద్భుత ప్రదర్శనతో అలరించారు. రమ్యకృష్ణ నటించిన పాపులర్ చిత్రం అమ్మోరును జూనియర్ టీం రీక్రియేట్చేసింది. యష్మి, ఇతర జూనియర్ టీం సభ్యులు రమ్యకృష్ణ జీవిత ప్రయాణాన్ని వర్ణించే ప్రదర్శనతో అబ్బురపరిచారు. 80, 90, వర్తమానాల్లో ఆల్ టైమ్ ఫేవరెట్హిట్స్ అయిన ప్రముఖ జీ తెలుగు షో సరిగమపలోని పాటలను సీనియర్లు, జూనియర్లు ఆలపించారు.వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం పాత, కొత్త, గతం, వర్తమానాన్ని ఏకతాటిపైకి తెచ్చింది. ఈ వేడుక జీ తెలుగు 19 సవంవత్సరాల విజయవంతమైన ప్రయాణానికి ప్రతీకగా నిలిచింది.

# వచ్చే నెల 9న కాకినాడ జిల్లా "అరసం" మహాసభ

- అభ్యుదయ రచయితల సంఘంలో సభ్యులుగా చేరండి

- పడాల వీరభద్రరావు



**కాకినాడ,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కాకినాడ జిల్లా శాఖ ఏర్పాటుచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వచ్చేనెల జూన్ 9న ప్రథమ మహాసభ కాకినాడలో జరప తలపెట్టడం జరిగిందని, ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. సాహితీవేత్తలు, రచయితలు ఈనెలఖరులోగా సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ రుసుం మూడు సంవత్సరాల కాలపరిమితికి 100/- రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. వివరాలకు :- పడాల వీరభద్రరావు,ఆంధ్రప్రదేశ్ అభ్యు దయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెల్ : 9493281776 సంప్రదించవచ్చు అని అన్నారు

# సర్ ఆర్డర్ కాటన్ 221 వ జన్మదిన వేడుకలు...



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక,**

సర్ధార్ కాటన్ 21వ జన్మదిన పురస్కరించు కుని సర్ ఆర్థర్ కాటన్ యూత్ సర్కిల్ వ్యవస్థాపక కార్యదర్శి టి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఎం.డి ఉస్మాన్ సరార్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక రివర్బే లో గల కాటన్ దొర విగ్రహానికి నివాళులర్పించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ కాంట్రాక్టర్ తోట సుబ్బారావు విచ్చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు యువత ఉద్దేశించి మాట్లాడుతూ సరార్థర్ కాటన్ బ్రిటిష్ వాడైన భారతీయులకు స్ఫూర్తి ప్రదాత,అపర భగీరథుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్ ఆర్థర్ కాటన్ యూత్ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు టి. శ్రీనివాస్ యాదవ్, సన్నిధానం శర్మ, కొప్పిశెట్టి శ్రీహరి, యువజన నాయకుడు సుభాన్ వల్లి, కోటిలింగాల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ వంగా ఉమా యాదవ్, ఎండి ఉస్మాన్, రివర్ బే బాలాజీ, రాజా కోటేశ్వరరావు, పెమ్మనబోయిన రాజేష్, ఎరక మహేష్, గజ్జి రాజా యాదవ్,ఈవేళ అశోక్, బూరి వెంకటేష్, జాంపేట స్వామి, కాట్రగడ్డ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల దాడిలో గాయపడిన జనసైనికుడిని పరామర్శించిన అనుశ్రీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన వైసీపీ నాయకులు రౌడీయిజం తో జనసేన మరియు కూటమి నాయకులపై భౌతిక దాడులకు తెగబడుతున్నారని జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ మండిపడ్డారు. స్థానిక 29వ వార్డులో వైసీపీ కార్యకర్తలు దాడి చేయడంతో 29వ వార్డు జనసేన నాయకులు సురేష్ నాయుడు గారు ఈ విషయాన్ని అనుశ్రీ దృష్టికి వచ్చారు వెంటనే అనుశ్రీ స్పందించి తీవ్రంగా గాయపడిన జనసేన పార్టీ క్రియాశీల నాయకులు,జన సైనికుడు లోలుగు సుధీర్ ని అనుశ్రీ పరామర్శించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని వైసిపి నాయకులను హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఏర్పడే జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ప్రభుత్వంలో వైసిపి ముసుగులో శాంతి భద్రతలకు భంగం కలిగించే రౌడీ మూకల పని పడతామని తెలిపారు. మరియు అనుశ్రీతో పాటు ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పైడిరాజు, సిటీ కార్యదర్శి విన్నావాసు, సిటీ సంయుక్త కార్యదర్శి కేల జయలక్ష్మి, జనసేన యువ నాయకులు బయ్యపునీడి సూర్య, మరియు జనసేన నాయకులు సింహాద్రి, తలారి శ్రీను పరామర్శించడం జరిగింది.

# వ్యతిరేకతే పోలింగ్ శాతానికి కారణం

- చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యం

- కూటమి అభ్యర్థులు - పంతం నానాజీ, టీటైం ఉదయ్ అత్యధిక మెజారిటీతో గెలుపు

మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ, కోఆర్డినేటర్ సత్తిబాబు దంపతులు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** వైఎస్సార్ సీపీపై వ్యతిరేకతే పోలింగ్ శాతం పెరిగేందుకు కారణమైందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ, టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు పేర్కొన్నారు. బుధవారం వలసపాకలలోని తమ నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలనపై అపార అనుభవం విజినరీ ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యమన్నారు. ఎన్నికల ట్రెండ్ ను బట్టి చూస్తే రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబును కోరుకుంటున్నారని, ఆయన మేనిఫెస్టోను జనం నమ్ముతున్నారని, రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. కాకినాడ రూరల్ లో, జిల్లాలో విజయం కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లకు దక్కడం ఖాయమన్నారు. ఎన్నికల్లో వారు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున పిల్లి అనంత లక్ష్మీకి సీటు ఇస్తే మిగతా పార్టీల లోని అభ్యర్థులు ఎవరైనా ఓడిపోతారు అన్న పరిస్థితుల్లో కూటమి తరపున సీటు పొందిన జనసేన పార్టీ అభ్యర్థి నానాజీ ఐతే చాలా సులువుగా గెలిచేస్తాం అన్న ప్రత్యర్థుల మాటలను తలదన్నేలా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పంతం నానాజీని గెలుపు దిశగా తీసుకెళ్లిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. తాము ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లి నానాజీకి ఓటు వేస్తే మాకు వేసినట్టే అని ప్రతీ ఇంటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించావున్నారం. అధికారంలోకి వచ్చిన వెనువెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. జూన్ 4వ తేదిన సంబరాలకు వేదిక కానుందని, రామరాజ్యం వస్తుందని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని, కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తారని జోస్యం చెప్పారు. భవిష్యత్తులో ప్రజలకు, పార్టీ శ్రేణులకు గానీ ఏ అవసరం వచ్చినా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్ దేవ్ సీతయ్య దొర, కూటమి నేతలు బొల్ల కృష్ణమోహన్, కర్రీ వెంకటరాజు, కాళ్ళ శ్రీను, మిరపల ప్రకాష్, గుబ్బల సత్తిబాబు, పడమటి వీరబాబు, మాత లక్ష్మణ్, చొక్కా జగన్, పిల్లి రామకృష్ణ, కొమిరిశెట్టి నరసింగరావు, బొజ్జ భవాని సాంబశివరావు, ఎలగా లోవరాజు, కేశపోయిన ఏడుకొండలు, వీరగని వెంకటేశ్వరరావు, టేకుమూడీ శ్రీను, కొల్లుబోయిన అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీరు తాగి ఒకరు మృతి... పలువురికి అస్వస్థత..

- కలుషిత నీరు తాగి ఒకరు మృతి... పలువురికి అస్వస్థత.. - పశువులు తాగే మురికి నీటిని తాగుతున్న గిరిజనులు - 23 ఏండ్లుగా చీకట్లో మగ్గుతున్న గిరిజన గ్రామం - మా గోడును పట్టించుకోండి మహాప్రభో.. - రోడ్డు, కరెంట్, తాగునీరుకు దూరంగా గిరి పుత్రులు



**కుక్కునూరు విశ్వంవాయిస్**

మండలం దామరచర్ల పంచాయతీ పరిధిలోని కురుములతోగూ గిరిజన గ్రామంలో గత 23 సంవత్సరాలుగా 50 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. 23 సంవత్సరాల క్రితమే ఏర్పాటైన ఈ గిరిజన గ్రామానికి రోడ్డు ,తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు లేకపోయినా అటవీ ప్రాంతంలో ప్రమాదకరమైన విష సర్పాల మధ్య బిక్కుబిక్కుమంటూ చీకట్లో కాలం వెల్లదిస్తున్నారు. కనీస సౌకర్యాలు లేని ఈ గ్రామంలో నివసిస్తున్న గర్భిణీలు, పిల్లలు, వృద్దులు, గిరిజనులకు ఏదైనా అనారోగ్య సమస్యలు సంభవిస్తే రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా 1.5 కిమిటర్లు డోలి మోసుకుంటూ దామరచర్ల ప్రధాన రహదారి వద్దకు తీసుకువచ్చి అక్కడి నుంచి అంబులెన్స్, ఇతర వాహనాల ద్వారా ఆసుపత్రులకు తరలిస్తున్నారు. అదే గిరిజన గ్రామంలో చెలమలోని కలుషిత నీరు తాగి ఒకరు చనిపోయారు. మరికొంత మంది వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితో హాస్పిటల్లో ట్రీట్ మెంట్ తీసుకుంటున్నారు.

కలుషిత నీరు తాగడంతోనే అస్వస్థతకు గురైనట్టు డాక్టర్లు చెప్పారని స్థానికులు చెబుతున్నారు. రెండ్రోజుల క్రితం వచ్చిన వర్షాలకు వాగులోకి వరదనీరు చేరడంతో చెలమ నీరు కలుషితమైంది. ఆ కలుషితమైన నీటిని తాగడంతో కొందరు అనారోగ్యంతో హాస్పిటల్లో చేరారు. వారిలో కారం బోజ్జమ్మ (60) వృద్ధురాలు బుధవారం ఉదయం మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన మడకం దేవయ్య (6), కల్లూరి శాంతి (6), మడెం సంజన(6) నెలల ఇద్దరు పసిపిల్లల తోపాటుగా పూనెం మంగయ్య (30), వెట్టి లక్ష్మి (40), పోడియం ఎర్రమ్మ (50)లు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలియడంతో వైద్య అధికారులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి బాధితులకు వైద్యం అందిస్తున్నారు.

వేసవికాలం కావడంతో చెట్ల ఆకులు రాలి పడి కుళ్లిపోయిన వ్యర్థాలు వరద నీటితో కలసి చేలమ నీటిలో చేరడం కారణంగానే నీరు కలుషిత కలుషితం అయి ఉండొచ్చని ఆ నీటిని తాగడం వలన అస్వస్థతకు గురయ్యారని, పశువులు తాగే మురికి నీటిని మేము తాగుతున్నామని అందువల్ల రోగాల బారిన పడుతున్నామని అధికారులకు తమ గోడును విన్నవించుకున్న పట్టించుకోలేదని గిరిజనులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఒకరు చనిపోయారు. ఇంకా చాలామంది రోగాల బారిన పడుతున్నారని అధికారులు తక్షణమే స్పందించి మా గ్రామంలో బోరు ఏపించాలని, బోరు ఏర్పాటు చేసే వరకు ట్యాంకర్ ద్వారా మంచినీటిని సప్లై చేయాలని బాధితులు కోరుతున్నారు.

# మంచి మెజార్టీతో గెలుస్తున్నాం

- నాయకులు, కార్యకర్తలను మరువలేము
- టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణుల సేవకు కృతజ్ఞతలు
- కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసిన ఓటర్లకు ధన్యవాదాలు
- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఎన్నడూ జరగని రీతిలో ప్రస్తుత ఎన్నికలు జరిగాయని, జగన్ నిరంకుశ పాలన పట్ల విసుగుచెందిన ప్రజలు కూటమి అభ్యర్థులకే ఏకపక్షంగా ఓట్లు వేశారన్న సంగతి చాలా స్పష్టంగా అర్ధమైంది మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం తెలుగుదేశం కంచుకోటని తెలిపారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తమ అబ్బాయి ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన దగ్గుబాటి పురంధేశ్వరి విజయం కోసం టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం చేశారని, అన్నిచోట్లా ప్రజలు అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓట్లన్నీ ఖచ్చితంగా కూటమి అభ్యర్థులకే పడ్డాయని, ఖచ్చితంగా 50 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇది జగన్ నిరంకుశ పాలన వల్ల ప్రజల్లో వచ్చిన మార్పుని పేర్కొన్నారు. జూన్ నాలుగు లెక్కింపు రోజున వైసిపికి ఓటిమి ఎంత దారుణంగా ఉంటుందో ప్రజలు చూపించబోతున్నారని తెలిపారు. ఆ రోజు నుంచే చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజల కష్టాలు, కడగండ్లు తీరనున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి , జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, పసుపుదళం కార్యకర్తలకు మరోసారి కృతజ్ఞతలు తెలువుకుంటున్నామన్నారు. అలాగే తమ విన్నపాన్ని మన్నించి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసిన ఓటర్లకు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ధన్యవాదాలు తెలిపారు.

# నిజమైన ప్రాతఃస్మరణీయుడు.. సర్ ఆర్థర్ కాటన్

- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



**ధవలేశ్వరం రూరల్, విశ్వం వాయిస్ దినపత్రిక:**

గలగలా గోదారమ్మ పరవళ్లు తొక్కుతుంటే... ఉభయగోదావరి జిల్లాల్లో పాడిపంటలుకు నిలయాలు గా మారాయి.అఖండ గోదావరికి బ్యారేజ్ నిర్మించిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్..గోదావరి జిల్లాలో ఎక్కడ చూసినా సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాలు కానవస్తాయి... ధవళేశ్వరం బ్యారేజి వద్ద సర్ ఆర్థర్ కాటన్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి కాటన్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాటన్ నడయాడిన గోదావరి ప్రాంతంలో జరిగిన సంఘటన ను ప్రస్తావిస్తూ..గోదావరి బ్యారేజ్ నిర్మాణం అనంతరం ఒక సత్ బ్రాహ్మణుడు సంధ్యావందనం చేస్తున్న సమయంలో కాటన్ దొర బ్రాహ్మణుని ఏమంటున్నారు అంటూ పలకరించగా గోదావరి కి బ్యారేజ్ నిర్మించిన కారణంగానే మేం నిత్యం పూజావందనాలు గోదావరి తీరంలో చేసుకునేందుకు వీలుగా ఉంది అని సమాధానం చెప్పారన్న విషయం వివరిస్తూ సర్ ఆర్థర్ కాటన్ నిజమైన ప్రాతఃస్మరణీయుడు గా పురంధేశ్వరి కీర్తించారు.ఇటువంటి మహనీయుడు జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను.

# శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులు ,,

**ఏలేశ్వరం, మే 15 ,విశ్వం వాయిస్ న్యూస్,,**

ఏలేశ్వరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎం.ఆర్. ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వ్యాసవి శిక్షణ శిబిరాలను బుధవారం ప్రారంభించినట్లు ఏలేశ్వరం శాఖ గ్రంధాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో విశ్రాంతి అధ్యాపకులు చెన్నాప్రగడ సత్య గాంధీ,ఏబీవీ ప్రసాద్, పుల్లయ్య, ప్రకృతి వ్యవసాయ మండల ట్రైనర్ మజ్జి నాగేశ్వరరావు పాల్గొని విద్యార్థిని విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణా తరగతులలో పలువురు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉమ్మడి ఎన్ డి ఏ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానంద రావు కి జన్మదిన శుభాకాంక్షలు

**జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గం ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్**




**కొత్తపేట మే 15 విశ్వం వాయిస్ న్యూస్.**

కొత్తపేట నియోజకవర్గానికి కాబోతున్న ఎమ్మెల్యే, కాబోయే మినిస్టర్ బండారు సత్యానందరావు మా సోదరులు ఉమ్మడి ఎన్ డి ఏ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానంద రావు కి జన్మదిన శుభాకాంక్షలు జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గం ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ హర్షం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఎన్డీఏ ఉమ్మడి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ బండారు సత్యానందరావు మా సోదరులు వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు జనసేన పార్టీ తరపున కొత్తపేట నియోజకవర్గ ప్రజల తరపున తెలియజేస్తూ ఉన్నాం. ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న నా సోదరులకు సత్యానందరావుకి శుభాకాంక్షలు అదేవిధంగా ఎన్నికల ఫలితాలలో భారీ విజయం సాధించబోతున్న మా సోదరులకు వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు జనసేన పార్టీ తరఫునుంచి ఘనంగా శుభాకాంక్షలు అందజేస్తూ ఉన్నాం. కొత్తపేట నియోజక వర్గ ప్రజలకు ప్రతిక్షణం అందుబాటులో ఉండే గొప్ప నాయకుడిగా ప్రజలు మెచ్చిన నాయకుడిగా రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరింత సేవ చేయాలని అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటారని, తన అన్న కి ఓటు వేసిన ప్రతి ఒక్క ఆడపడుచులకు అన్ని వర్గాల ప్రతి ఒక్కరికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ఉన్నాను. అదేవిధంగా తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలను అన్ని వర్గాల వారిని పార్టీలకు అతీతంగా కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు సాగాలని మనస్పూర్తిగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ ముందుకు సాగాలని కోరుచున్నాం అన్నారు.

## స్థానికంగా ఫిర్యాదులు రాకుండా చూడాలి

**ఎంపిడిఓ కృష్ణ మోహన్**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఉపాధి పనులకు కూలీల ను కేటాయించే సందర్భంలో స్థానిక పరిస్థితులను పరిగణన లోకి తీసుకోవాలని ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకునే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లు పై ఉంటుందన్నారు. పనులకు నియమించే కూలీల సంఖ్య పని పరిమాణం బట్టి ఉండాలని పని అవసరం కంటే అధిక సంఖ్యలో కూలీలు ను నియమించారాదని ఫీల్డ్ అసిస్టెంట్లు ను ఆదేశించారు. పనుల పై ఫీల్డ్ స్థాయిలో ముమ్మరంగా తనిఖీలు చేయాలని ఏ పి ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ పి ఓ శ్రీను బాబు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా 221 సర్దార్ కాటన్ జయంతి

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మండలం సర్ ఆర్థర్ కాటన్ చిరస్మరణీయుడని వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షుడు కొవ్వూరి త్రినాధ రెడ్డి,



జడ్పిటిసి నల్లమిల్లి మంగతాయారు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని బుధవారం పసలపూడి లాకు వద్ద సరార్ధర్ కాటన్ 221 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధవళేశ్వరంలో ఆనకట్టను నిర్మించి బీడువారిన భూములను సస్యశ్యామలం చేసి పట్టెడన్నం పెట్టిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నేత సత్తి వెంకట రెడ్డి, పలువురు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## సర్ ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



బెండమూర్లంక గ్రామంలో అపర భగీరదుడు, డెల్టా రూపశిల్పి సర్ అర్ధర్ కాటన్ మహాశయుని జయంతి సందర్భంగా ఘన నివాళి. బిజిపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, రైతు నాయకులు యాళ్ల వెంకటానందం, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి నూకల బలరాం సి ఐ టీ యు జిల్లా కార్యదర్శి

**కొత్తపేట మే విశ్వం వాయిస్ న్యూస్ :**



యాక్సిడెంట్ లో చనిపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని డి అర్ ఓ ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సి ఐ టీ యు జిల్లా కార్యదర్శి నూకల బలరాం పి. గన్నవరం మండలం ఊడిమూడి వద్ద మంగళవారం జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో చనిపోయిన అయిదుగురి కుటుంబాలను కొత్తపేట ఏరియా హాస్పిటల్ వద్ద కలసి సిఐటియు తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ,చనిపోయిన వారికి ఒక్కొక్కరికి 50 లక్షల చొప్పున, హాస్పటల్ లో ఉన్న క్షతగాత్రులకు 25 లక్షల చొప్పున నష్ట పరిహారం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని సి ఐ టీ యు గా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ఎన్ని ప్రమాదాలు జరిగినా యాజమాన్యం తనకు పట్టనట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. ఫిట్నెస్ లేని బస్సులను, స్క్రాప్ కి వచ్చిన బస్సుల ను కూడా రోడ్ల మీద తిప్పుతూ ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతుందని అన్నారు. ఈ బస్సులు నడపలేమని డ్రైవర్ ,కండక్టర్లు చెప్పినప్పటికీ వారి మాటను పెడచెవిని పెట్టి వారిని బెదిరించి వేధింపులకు గురి చేస్తుందని అన్నారు. ఇది ప్రమాదం అనుకోమని ఆర్టీసీ యాజమాన్యం చేసిన హత్యలుగానే దీన్ని పరిగణిస్తామని అన్నారు. ఆర్టీసీ యాజమాన్యాన్ని శిక్షించాలని, చనిపోయిన వారి కుటుంబానికి వారి కుటుంబంలో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లోడింగ్ అన్లోడింగ్ చేసే కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు నాయకులు భాస్కరరావు, ఎంపీటీసీ మోషే, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద స్ట్రాంగ్ సెక్యూరిటి

**జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్**

**అమలాపురం ( విశ్వం వాయిస్ న్యూస్ )**



స్ట్రాంగ్ రూమ్ ల వద్ద స్ట్రాంగ్ సెక్యూరిటి , స్ట్రాంగ్ రూమ్ ల సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ ను బుధవారం జిల్లా ఎస్పీ శ్రీధర్ పరిశీలించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా చెయ్యేరు, శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్న స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రత ను డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. శ్రీధర్ బుధవారం పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల యొక్క మూడంచెల భద్రతలో మొదటి స్థాయిలో కేంద్ర సాయుధ బలగాలు, రెండవ స్థాయిలో ఆర్మడు రిజర్వుడు బలగాలు , మూడవ స్థాయిలో సివిల్ పోలీసు బలగాలను మొహరెప్ప చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది అని తెలిపారు.

ప్రతి స్ట్రాంగ్ రూమ్ , పరిసరాలలో సిసిటివి కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ప్రతి స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో గస్తీ ఏర్పాటు చేసామన్నారు. స్ట్రాంగ్ రూమ్ లకు ఉన్నత స్థాయి అధికారులను ఇంచార్జీలుగా నియమించినట్లు తెలిపారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ ఇంజన్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్ లు కూడా ఏర్పాటు చేశారన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పరిచిన కేంద్రాల ఎంట్రెన్స్ గేట్ లోపలికి, పరిసరాలలోకి గుర్తింపు కార్డులు లేని వ్యక్తులు లేదా అనధికార వ్యక్తులు , ఇతరుల వాహనాలకు అనుమతి లేదన్నారు . రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ఏజెంట్లు ఔటర్ పెరిమీటర్ వరకు మాత్రమే వెళ్లాలిని ఎస్పీ తెలిపారు. రిటర్నింగ్ అధికారులు ఇన్నర్ పెరిమిటర్ వరకు వెళ్లాలి అని అన్నారు . స్ట్రాంగ్ రూమ్‌కి ఒకే ప్రవేశ ద్వారం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గదికి డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయబడింది అన్నారు. జూన్ 4 న ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్ల పై ప్రత్యేక పోలీసు నిఘా కొనసాగుతుందని తెలిపారు.

## ఓటమి భయంతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్న వైసిపి

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఓటమి తప్పదని తెలుసుకున్న వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని రావణకాష్టం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలోని పలు చోట్ల టీడీపీ నేతలపై దాడులు చేసిన వైసీపీ గుండాలను వెంటనే శిక్షించాలన్నారు. ప్రజాతీర్పు పసిగట్టిన వైసీపీ నేతలు ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అధికారం కోల్పోతే దోచుకునేందుకు మార్గాలు మూసుకుపోతాయనే భయంతో వైసీపీ నాయకులు విచ్చలవిడిగా మారణాయుధాలు చేతబట్టి రోడ్లపై స్వైర విహారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాలు విలువడగానే ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం వైసీపీ ముసుగు వేసుకున్న అసాంఘిక శక్తుల లెక్కలు తేల్చుతుందని హెచ్చరించారు.

## ఘనంగా పెందుర్తి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

**- టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో...**

**- జీవకారుణ్యసంఘం వృద్ధులకు - రొట్టెలు,పండ్లరసం పంపిణి**

**- వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసిన పెందుర్తి కుమారుడు అభిరామ్**

**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ దినపత్రిక:**



రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు బుధవారం సాయంత్రం శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీ హ్యూమన్ రైట్స్ ఎస్సీ సెల్ చైర్మన్,రాజమండ్రి సిటీ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో జీవకారుణ్య సంఘం వృద్ధుల సమక్షంలో జరిగిన ఈ పుట్టినరోజు వేడుకల్లో పెందుర్తి కుమారుడు పెందుర్తి అభిరామ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు, రోగులకు రొట్టెలు, పండ్లరసం పంపిణీ చేశారు. ఖండవిల్లి లక్ష్మి మాట్లాడుతూ తన రాజకీయ గురువు మాజీ ఎమ్మెల్యే ,టీడీపీ సీనియర్ నాయకులు పెందుర్తి వెంకటేష్ జన్మదిన వేడుకలు జీవకారుణ్య సంఘం వృద్ధుల మధ్య జరగడం సంతోషంగా ఉందన్నారు. తనను రాజకీయంగా ఎంతో ప్రోత్సాహించే వెంకటేష్ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎప్పుడూ ప్రోత్సాహిస్తారని అందుకే జీవ కారుణ్య సంఘంలో ఈ పుట్టినరోజు వేడుకలు జరిపినట్లు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలకు వెంకటేష్ కుమారుడు పెందుర్తి అభిరామ్ హాజరుకావడం తమకు మరింత ఆనందాన్ని కలిగించిందని ఖండవిల్లి లక్ష్మి అన్నారు. పెందుర్తి అభిరామ్ మాట్లాడుతూ తన తండ్రి పెందుర్తి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు సోదరి సమానురాలు ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో జీవకారుణ్య సంఘం వృద్ధుల మధ్య నిర్వహించడం సంతోషకరమన్నారు. పుట్టినరోజు వేడుకల్లో తమ్మినీడి టింకు, బెజవాడ దుర్గాప్రసాద్, బెజవాడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను కార్మికులుగా మార్చడం చట్ట రీత్యా నేరం



**- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై కార్మిక,ఇతర శాఖలతో స్పెషల్ డ్రైవ్**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

తూర్పుగోదావరిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం కార్మిక శాఖ మరియు ఇతర శాఖల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 6 నుండి 14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు ఉచిత నిర్బంద విద్య పొందడం వారికి రాజ్యాంగం కల్పించిన హక్కు ఈ వయస్సులో ఉన్న పిల్లలను కార్మికులుగా మార్చడం చట్ట రీత్యా నేరం,అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. పిల్లల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు, వ్యవస్థలు మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలందరికి మంచి విద్య, స్వేచ్ఛగా జీవించే పరిస్థితులను కల్పించడం అందరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొన్ని బృందాలను ఏర్పడి పట్టణంలోని పలు ప్రాంతాలలో తనిఖీ చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలకు సంబంధించిన నివేదికను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ. సి.డి.ఎస్.పి.డి. విజయ కుమారి ,డి.ఇ.ఓ. కె. వాసు దేవరావు,ఎం.ఇ.ఓ. బి. దిలీప్ కుమార్, సి.డబ్ల్యూ.సి.చైర్మన్ పి. సూర్య ప్రభావతి, కార్మిక శాఖ అధికారులు,డి. సి.ఆర్.బి.సిబ్బంది మరియు ఎన్.జి.ఓ. సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్



**కొత్తపేట.మే 15. విశ్వం వాయిస్ న్యూస్.**

గన్నవరం నియోజవర్గం ఊడిమూడి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ పరామర్శించారు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి కి విచ్చేసి శవ పంచనామా వద్ద ఉన్న మృతదేహాలను పరిశీలించి వారికి నివాళులు అర్పించారు. అక్కడ ఉన్నటువంటి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇటువంటి సంఘటనలు చాలా దురదృష్టకరమని మనసును కలిచి వేస్తాయని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు గన్నవరం నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ నామన రాంబాబు టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు డొక్కా నాద్ బాబు ఉన్నారు. నామన ఫౌండేషన్ ద్వారా నామన రాంబాబు బాధిత నాలుగు కుటుంబాలకు వారికి తక్షణ సహాయం కింద ?20000/- రూపాయలు గంటి హరిష్ మాదూర్ చేతులు మీదుగా అందించారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసిన వారిలో పి గన్నవరం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు తోలేటి సత్తిబాబు కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాస్ కొత్తపేట గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, గుబ్బల మూర్తి రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి సంసాని పెద్దరాజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు శిరగనీడి వెంకటేశ్వరరావు టీ యన్ యస్ య ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ పి గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి గుత్తుల రామకృష్ణ ఉడిమూడి జి పెదపూడి సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండారు సత్యానందరావు జన్మదిన వేడుకలు



**కొత్తపేట మే విశ్వం వాయిస్ న్యూస్.**

కొత్తపేట నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు జన్మదిన వేడుకలు కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బండారు సత్యానందరావు తనయుడు సంజీవ్ చే కేక్ కట్ చేయించారు. బాణాసంచా కాల్చి స్వీట్స్ అందరికీ పంచారు. అనంతరం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు పాలు పండ్లు రొట్టె పంచిపెట్టారు. బండారు సత్యానందరావు పుట్టినరోజు వేడుకలకు ఎప్పుడు దూరంగా ఉంటారు. ఆయన అందుబాటులో లేకపోయినా ఆయన అభిమానులు పార్టీ శ్రేణులు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహిస్తారు.

ఈసారి ఎన్నికల సమయం కావడంతో విజయోత్సవం దిశగా జోష్ లో ఉన్న కార్యకర్తలు మరింత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాట్లాడుకుందాం రండి...!

- ఒక్కో రోజు ఒక్కో మండలంలో... - 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి
- నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన
- ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా
- ఆయా మండలాల్లోని ప్రతి గ్రామంలో 20నిమిషాల పాటు సమావేశం
- 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి

**ఖమ్మం ప్రతినిధి ,మె 15 విశ్వం వాయిస్**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.



### ప్రజల వద్దకే పాలన అనే రీతిలోనే..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు.

### - ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాలు...

నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15నుంచి 18 గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.

## జనం మార్పు కోరుకున్నారు.. గెలుపు టిడిపిదే..

### - పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరి

**పలాస,మే 15 విశ్వంవాయిస్**



పలాస నియోజకవర్గ ఓటర్లలో కచ్చితంగా చైతన్యం కనిపించిందని.. ఈసారి వారు మార్పు కోరుకున్నారని టిడిపి నేత, వజ్రపు కొత్తూరు పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరి అన్నారు. బుధవారం పలాస లో ఆయన మాట్లాడుతూ ఓటర్లు అమూల్యమైన వారి ఓటును ఆలోచించి టిడిపి కూటమికి ఓటు వేశారన్నారు. వచ్చే నెల జూన్ 5న తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పలాసలో ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌతు శిరీష 20వేల ఓట్ల మెజారిటీతో గెలుపు స్పష్టమైందన్నారు. గడచిన ఐదేళ్లు పలాస ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేయడం కాక టిడిపి క్యాడర్ కు అనేక కష్టాలు, నష్టాలు, బెదిరింపులు, బతకడమే కష్టంగా మారే దుర్భర పరిస్థితులు వైసీపీ సృష్టించింది అన్నారు. ప్రధానంగా స్థానిక అన్నదాతలకు సాగునీరు లేకుండా ప్రజలకు త్రాగునీరు లేకుండా అల్లాడిన జనం ఆవేదన, పన్నుల టాక్స్ రూపంలో బాదుడు, విద్యుత్ చార్జీల పెంపు, ఇలా ఐదేళ్లు కష్టాలకు విముక్తి లభించే రోజు దగ్గరలోనే ఉందని ఆశించి ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామం, ప్రతి పల్లెకు, కాలనీకు, సందుకు వెళ్లడం జరిగిందని వారి సమస్యలను టిడిపి శ్రేణులు గుర్తించడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని దువ్వాడ హేంబాబు చౌదరి స్పష్టం చేశారు.

## బి.సిలపై దాడులు సమాజానికి సిగ్గు చేటు

### - జలసూత్రం ఆవేదన

**గన్నవరం ,మె 15 విశ్వం వాయిస్**

ఎన్నికల వేళ బి.సి.సామాజిక వర్గాలపై దాడులు చేయడాని సమాజాన్ని కి ఎం సంకేతాలు ఇస్తున్నారంటూ వైసీపీ బి.సి విభాగం కార్యదర్శి జలసూత్రం రామమోహనరావు (బ్రాడ్ వె) ప్రశ్నించారు. బుధవారం మీడియా తో జలసూత్రం మాట్లాడుతూ గురజాలో బి.సి నేతలు ,కార్యకర్తలపై దాడులకు తేగబడటం వేనుక ఎవరుఉన్నది రాష్ట్ర ప్రజలకు తేల్సిపోయిందన్నారు. సమాజంలో బి.సిలు ఎవరికి తలవంచరని ,ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతున్న బి.సిలను అణగదొక్కె ప్రయత్నాలను విరమించుకోవాలని హితవు పలికారు. గురజాలో జరిగిన సంఘటన తలదించుకునేలా ఉందని ,ఎన్నికల్లో విజయం ,ఓటమిలు సర్వసాధరణ విషయాలని గుర్తుకు పెట్టుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో అందరు సమానమేనన్న సత్యాన్ని గ్రహించగలిగితే ఎవరు.. ఎవరిపై గోడవలు పడరని పేర్కొన్నారు. వైసీపీ కిచెందిన బి.సి వర్గాలవారు గుడిలో తలదాచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం చూడాలని కోరారు...

## ఖరీఫ్‌కు రైతులను సిద్ధం చేయండి

### :- ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్



**పత్తికొండ మే 15 ,మె 15 విశ్వం వాయిస్**

రానున్న ఖరీఫ్ణనుకు రైతులను అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సిద్ధం చేయాలని పత్తికొండ వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి ఏడిఏ మోహన్ విజయ్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక ఏడిఏ కార్యాలయంలో వివిధ మండలల వ్యవసాయాధికారుల, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో గ్రామాల్లోని రైతులను వ్యవసాయ వ్యవసాయ విచారణ అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎరువులు విత్తనాలు తదితర అంశాలపై వివరించాలన్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండి పంటల సాగుకు అవసరమయ్యే సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రైతులు మట్టి నమూనా పరీక్షలు నిర్వహించుకుని సీజన్ కు ఆయా పంట పొలాల భూసార పరీక్షల ఫలితాలను వివరించి ఏ పంటలు సాగు చేసుకుంటే లాభదాయకంగా ఉంటుంది తదితరాంశాలపై వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు, దేవనకొండ, సురేష్ బాబు, వెల్దుర్తి అక్బర్ బాషా, క్రిష్ణగిరి వెంకటేశ్వర్లు, తుగ్గలి పవన్ కుమార్, మద్దికేర రవి, డివిజన్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

## మెదక్ ఎంపీగా రఘునందన్ రావు భారీ మెజారిటీతో గెలవడం ఖాయం

**మెదక్ జిల్లా ప్రతినిధి ,మె 15 విశ్వం వాయిస్**



మెదక్ ఎంపిగా ఎం.రఘునందన్ రావు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని పాపన్నపేట మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వడ్ల సంతోష్ చారి బుధవారం నాడు ఒక ప్రకటనలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో వేరు వేరు గా మాట్లాడుతూ బిజెపి ఎన్నికల ఫలితాల భరోసా గురించి అంచనా వేశామని జూన్ 04న మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు అత్యధిక మెజార్టీతో చాలా కాలం తర్వాత మెదక్ లోక్సభ నియోజకవర్గంపై కమలం జెండా ఎగర వేయబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.అన్ని పోలింగ్ బూతుల నుండి కూడా భారతీయ జనతా పార్టీకి మినిమం 50% ఓట్ షేర్ జరిగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. దాదాపు 20 సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందించినప్పటికీ ఇంతవరకు ఏస్థాయిలో కూడా పార్టీ అధికారంలోకి రాలేదని చాలామంది సీనియర్ బిజెపి కార్యకర్తలు ఇన్ని సంవత్సరాలు ప్రజలకు మద్దతుగా ధర్నాలు, రాస్తారోకోలు పార్టీ కార్యక్రమాలు సమ్మెలు మద్దతులు రైలురోకోలు, కార్మికులకు కర్షకులకు నిరుద్యోగులకు అండగా నిలబడి పోరాటాలు చేశారే తప్ప ఏనాడు అధికారం కోసం ఉవిల్లు ఊరలేదని, కేంద్రంలో నరేంద్ర మోడీ 10 సంవత్సరాలు చేసిన సుస్థిర పాలనను చూసి ఈనాడు ప్రజలందరూ ఏకపక్ష నిర్ణయం తీసుకొని భారతీయ జనతా పార్టీని గెలిపిస్తున్నారని, అందులో భాగంగా మన మెదక్ పార్లమెంటుపై కూడా కమలం జెండా ఎగురుతుందని దానివల్ల ఎన్నో ఏళ్లుగా ప్రజాసేవ అంకితమైన భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త మిత్రులందరూ కూడా ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ సంతోషం జూన్ 04తో గెలుపుకల సాకారం అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులు బిజెపికి దరిదాపుల్లో కూడా రారని ప్రతి బూతులో కూడా బిజెపికి ఓటర్లు పట్టం కట్టారని తాను గ్రౌండ్ లెవెల్‌లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి చూశాన్నారు. ఇంత ధీమాగా ఈ సందర్భంగా పాపన్నపేట మండల శాఖ తరపు నుండి రఘునందన్ రావుకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ గెలుపు కోసం అహెూరాత్రులు శ్రమించి కష్టపడి పని చేసినటువంటి ప్రతి కార్యకర్తకు సీనియర్ నాయకులకు శక్తి కేంద్ర ఇన్చార్జిలకు అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు...

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు


### :- ఎన్నికల కోడ్ అమలులో ఉంది :- పత్తికొండ అర్బన్ సీఐ కె మురళీమోహన్

**పత్తికొండ మే 15 ,మె 15 విశ్వం వాయిస్**



ఎన్నికల కోడ్ అమల్లో ఉందని ఎవరైనా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని పత్తికొండ అర్బన్ సీఐ కె.మురళీమోహన్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతియుతంగా జీవించాలన్నారు. గొడవల వల్ల తీవ్రంగా నష్టపోయేది ప్రజలే నని కావున ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారి గురించి తెలియజేయాలని, తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రతిఒక్కరూ గుర్తించుకొని అందుకు తగ్గట్టుగా నడుచుకోవాలన్నారు.

## అడల్ట్ బిసిజి టీకా కార్యక్రమం




**చీపురుపల్లి మే 15 ,మె 15 విశ్వం వాయిస్**

నియోజకవర్గం మెరకముడిదాం మండలంలో వైద్యాధికారి కె అజిత్ బాబు మాట్లాడుతూ 2024 మే 16 నుండి ప్రతి సచివాలయం పరిధిలో అడల్ట్ బీసీజీ టీకా కార్యక్రమం నిర్వహించబడునని తెలుపడం జరిగింది 2025 నాటికి టీబి క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రారంభించబడినది అని 18సంపై బడిన వారిలో పాత టీ బి వ్యాధిగ్రస్తులు టీబి రోగుల కుటుంబ సభ్యులు మధుమేహ వ్యాధిగ్రస్తులు ధూమపానం చేసే వారికి 60సం పైబడిన వారికి బిఎం తక్కువ ఉన్న వారికి మాత్రమే బిసిజి వాక్సినేషన్ ను ప్రతి గురువారం వేయబడునని తెలుపడం జరిగింది ప్రస్తుత సర్వే ప్రకారం సిటిజన్స్ మండలం పిహెచ్సి పరిధిలో కన్సెంట్స్ 5614 మంది ఉన్నారని వీరందరికీ మూడు నెలల వ్యవధిలో వాక్సినేషన్ పూర్తి చేయబడునని ఈ కార్యక్రమం పీహెచ్సి పరిధిలో గల వైద్యాధికారులు మరియు సూపర్ వైజర్‌ల పర్యవేక్షణలో నిర్వహించబడును అని తెలుపడం జరిగింది...

## మావోయిస్టుల ప్రభావ ప్రాంతాల్లో ప్రశాంతంగా ఎన్నికలు

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్

**ముంచంగి ,మె 15 విశ్వం వాయిస్**



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛన్య సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని జిమాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూఅల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఎఎస్పీ ధీరాజ్ ల ఆదేశాల మేర జిమాడుగుల సిఐ రమేష్ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టమాన్నారు. ముంచింగి పుట్టు మండల పరిధిలో మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలైన బుసిపుట్, బుంగపుట్, రంగాబయులు, లక్ష్మింపురం, గ్రామ పంచాయతీ పరిధిలలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేర సార్వత్రిక ఎన్నికలు మే 13న ఎటువంటి అవాచనియ కార్యక్రమాలకు పాల్పడకుండా, ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా మారుమూల గిరిజనులు తమ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకున్నారని జి, మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్, స్థానిక ఎస్సై కె, రవీంద్ర, విలేకరుల సమావేశంలో తెలపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. రాష్ట్ర విభజన అనంతరం రెండవ దఫా ఎన్నికల్లో మారుమూల ప్రాంతాలలో విస్తృతంగా ఓటు హక్కు వినియోగం కొరకు అవగాహన సదస్సును రెవెన్యూ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించడంతో ఆదివాసి గిరిజనులు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడంతో ఎన్నాడు లేని విధంగా పోలింగ్ అయ్యిందని తెలిపారు. మారుముల ప్రాంతాలు సైతం స్పెషల్ పార్టీ, సిఆర్పిఎఫ్ బలగాలతో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేసి మోహరించారని. ఓటర్లకు అధైర్య పడకుండా ఓటు హక్కు వినియోగించు కునేందుకు వెళ్లారని తెలిపారు. మండలంలో పోలింగ్ 75 శాతం జరిగిందని ఆయన తెలిపారు.

సినీ వాయిస్ CINEMA

## కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో
# కియారా సందడి



77వ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో హీరోయిన్ కియారా అద్వానీ తొలిసారి సందడి చేయనున్నారు. రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్యానెల్‌లో ఆమె మన దేశం నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్నారు. ఈనెల 14న ప్రారంభమైన ఈ ఉత్సవాలు 25 వరకూ కొనసాగుతాయి. కాన్స్‌కి మనదేశం తరఫున పలుమార్లు ఐశ్వర్యా రాయ్ ప్రాతినిధ్యం వహించారు. తర్వాత సోనమ్ కపూర్ కూడా మెప్పించారు. ఈ ఏడాది ఆ అవకాశం కియరా అద్వానీని వరించింది. కాన్స్‌లో వేనిటీ ఫెయిర్ హోస్ట్ చేస్తున్న 'రెడ్ సీ ఫిల్మ్ ఫౌండేషన్ ఉమెన్ ఇన్ సినిమా' కార్యక్రమంలోనూ పాల్గొంటారు. ప్రపంచ సినిమాకు ప్రోత్సాహకాలు, చిత్రీకరణ, సినిమా నిర్మాణంలో వస్తున్న సాంకేతిక అంశాలపై నాలుగు ప్యానెళ్లలో చర్చలు జరగనున్నాయి. 18న లా ప్లేజ్ డెస్ పామ్స్‌లో జరగబోయే చర్చల్లోనూ కియారా పాల్గొంటారు.

## డబ్బు కోసం కాదు .. ఎన్టీఆర్ కోసమే ఆ సాంగ్ చేశాను: హీరోయిన్ కాజల్



కాజల్ తన కెరియర్ ను మొదలుపెట్టి 20 ఏళ్లు అయింది. తెలుగు .. తమిళ భాషల్లో ఒకే సమయంలో ఆమె స్టార్ హీరోయిన్ గా కొనసాగింది. ఇక్కడా .. అక్కడా కూడా ఆమె సీనియర్ స్టార్ హీరోలతో సైతం ఆడిపాడటం విశేషం. అలాంటి కాజల్ ఇప్పుడు కూడా తన జోరును కొనసాగిస్తూనే ఉంది. 'ఇండియన్ 2' .. 'సత్యభామ' సినిమాలతో త్వరలో ప్రేక్షకులను పలకరించనుంది. కాజల్ హీరోయిన్ గా తన జోరు కొనసాగుతున్న సమయంలోనే 'జనతా గ్యారేజ్'లో ఎన్టీఆర్ తో కలిసి 'నేను పక్కా లోకల్' అనే స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఆ సాంగ్ అటు యూత్ ను .. ఇటు మాస్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పటికీ చాలా ఫంక్షన్స్ లో ఆ పాట వినిపిస్తూ ఉంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కాజల్ మాట్లాడుతూ .. "ఎక్కువ మొత్తం పారితోషికం ఇవ్వడం వలన నేను ఆ సాంగ్ చేశానని చాలామంది అనుకుంటారు. కానీ అందులో ఎంతమాత్రం నిజం లేదు. ఎన్టీఆర్ గారు అంటే నాకు ఎంతో అభిమానం. ఆయనతో కలిసి సినిమాలు చేశాను. ఆయన వల్లనే ఆ పాట చేయడానికి ఒప్పుకున్నాను" అని అన్నారు.

## దక్షిణ' ట్రైలర్ విడుదల



కబాలి ఫేమ్ సాయి ధన్షిక ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'దక్షిణ'. ఓషో తులసి రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. కల్ట్ కాన్సెప్ట్స్ మూవీ బ్యానర్‌పై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. రిషవ్ బసు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను డైరెక్టర్ బుచ్చిబాబు సనా విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ 'ఈ మధ్య కాలంలో నన్ను బయపెట్టిన ట్రైలర్ ఇదే. తులసి రామ్ టాలీవుడ్‌కి మరో ట్రెండ్ సెట్టర్. దక్షిణ సినిమాతో సైకో థ్రిల్లర్‌ను ఇవ్వబోతున్నారు' అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాతలతో పాటు చిత్రబృంద సభ్యులు కూడా పాల్గొన్నారు.




## 'దేవర' నుంచి అదిరిపోయే అప్‌డేట్!

**మే 20వ తేదీన తారక్ బర్త్‌డే**

**ఒకరోజు ముందే మూవీలోని 'ఫీయర్ సాంగ్'ను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటన**

**ఎన్‌టీఆర్ కత్తి పట్టుకున్న మాస్ పోస్టర్‌ను జత చేసిన వైనం**

ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబోలో తెరకెక్కుతున్న దేవర నుంచి ఓ క్రేజీ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. మే 20వ తేదీన తారక్ బర్త్‌డే కాగా ఒకరోజు ముందే 19న 'ఫీయర్ సాంగ్'ను విడుదల చేయనున్నట్లు తాజాగా ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. "పెను తుపాను కోసం అంతా సెట్ చేశాం. మే 19న తీరాన్ని చుట్టుముట్టి సునామీని సృష్టిస్తుంది" అంటూ చిత్ర బృందం పోస్ట్ చేసింది. దీనికి ఎన్‌టీఆర్ కత్తి పట్టుకున్న మాస్ పోస్టర్‌ను జత చేశారు. ఇక ఈ మూవీలో తారక్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే మరో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నాడు. 'జనతా గ్యారెజ్' వంటి సూపర్ హిట్ తర్వాత ఎన్‌టీఆర్, కొరటాల కాంబినేషన్‌లో వస్తున్న మూవీ కావడంతో దేవరపై భారీ అంచనాలు ఉన్నాయి.

క్రీడా వాయిస్

# మైస్నమ్ సంచలనం

**తొలిరౌండ్‌లో ప్రణయ్ కు ఝలక్**

**థాయ్ లాండ్ ఓపెన్**



బ్యాంకాక్: థాయ్ లాండ్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో పెను సంచలనం నమోదైంది. 9వ ర్యాంక్ ఆటగాడు హెచ్‌ఎస్ ప్రణయ్ ను భారత్‌కే చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారుడు మీరాబ లువాంగ్ మైస్నమ్ తొలిరౌండ్‌లో ఝలక్ ఇచ్చాడు. అర్హత మ్యాచ్‌లు ఆడి భారత్‌నుంచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించిన ఏకైక షట్లర్ మైస్నమ్ మాత్రమే. బుధవారం హోరాహోరీగా సాగిన తొలిరౌండ్ పోటీలో మైస్నమ్ 21-19, 21-18తో వరుససెట్లలో ప్రణయ్ ను చిత్తుచేశాడు. ఈ మ్యాచ్ కేవలం 55 నిమిషాల్లోనే ముగిసింది. మైస్నమ్ 85వ ర్యాంక్ ప్లేయర్. ఇతర తొలిరౌండ్ పోటీల్లో కిరణ్ జార్జి 15-21, 21-13, 17-21తో మాడ్స్ క్రిస్టోఫర్(డెన్మార్క్), సతీశ్ కరుణాకరన్ 13-21, 17-21తో హాంకాంగ్ చైనా షట్లర్ జాసన్ గునావాన్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో 51వ ర్యాంకర్ అస్మిత చాలిహా మినహా.. మిగిలిన షట్లర్లందరూ పరాజయాన్ని చవిచూశారు. తొలిరౌండ్‌లో అస్మిత 19-21, 21-15, 21-14తో 54 నిమిషాల్లో ఇండోనేషియాకు చెందిన ఈస్టర్ నురుమూను ఓడించి రెండోరౌండ్‌కు చేరింది. ఫారూఖీ 13-21, 13-21తో గువా(చైనా), మాల్విక బన్సోద్ 11-21, 10-21తో హాన్(చైనా), హుడా 21-14, 14-21, 9-21తో టాన్(జర్మనీ) చేతిలో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల డబుల్స్‌లో టాప్‌సీడ్ చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ శుభారంభం చేశారు. తొలిరౌండ్‌లో వీరు 21-13, 21-13తో మలేషియాకు చెందిన టాంగ్-వూరు, నూర్ మహ్మద్‌లను ఓడించారు. ఇక పురుషుల డబుల్స్‌లో ఎస్ పాండా-ఆర్ పాండా 21-9, 21-5తో భారత షట్లర్లను చిత్తుచేసి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు.

## సర్వీస్ గన్‌తో కాల్చుకున్న సచిన్ సెక్యూరిటీ గార్డు



జల్గావ్: సచిన్ టెండూల్కర్‌కు భద్రతా సిబ్బందిలోని స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జామ్నేర్ పట్టణంలోని తన స్వంత ఇంట్లో అతను కాల్చుకున్నట్లు తెలుస్తోంది. బలవన్మరణానికి పాల్పడిన ఆ పోలీసును ప్రకాశ్ కాప్డేగా గుర్తించారు. కొన్ని రోజుల నుంచి లీవ్‌లో ఉన్న ఈ జవాన్ సర్వీస్ గన్‌తో మెడలో కాల్చుకున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం తెల్లవారుఝామున 1.30గం॥లకు అతను ఆత్మహత్య చేసుకున్నట్లు జామ్నేర్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ షిండే తెలిపారు. వ్యక్తిగత కారణాలతోనే ఆ జవాన్ బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని, ఈ కేసును ఎస్ఆర్పీఎఫ్ దర్యాప్తు చేస్తుందని షిండే తెలిపారు.

## టాప్ ప్లేస్ మిస్..

# రాజస్థాన్‌పై పంజాబ్ ఘనవిజయం

**రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో గెలిచిన పంజాబ్ కింగ్స్**

**145 పరుగుల లక్ష్యం 18.5 ఓవర్లలో ఛేదన**

**బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణించిన పంజాబ్ కెప్టెన్ సామ్ కర్రాన్**



లీగ్ దశలో మిగిలివున్న రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ఐపీఎల్-2024 పాయింట్ల పట్టికలో నిలవాలనుకున్న రాజస్థాన్ రాయల్స్ ఆశలపై పంజాబ్ కింగ్స్ నీళ్లు చల్లింది.



గువాహటి వేదికగా జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. రాజస్థాన్ నిర్దేశించిన 145 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి 18.5 ఓవర్లలోనే పంజాబ్ ఛేదించింది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ సామ్ కర్రాన్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అదరగొట్టి జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించాడు. లక్ష్య ఛేదనలో ఇతర బ్యాటర్లు తడబడ్డటప్పటికీ సామ్ కర్రాన్ 41 బంతుల్లో 63 పరుగులు బాది జట్టుని విజయతీరాలకు చేర్చే వరకు క్రీజులోనే ఉన్నాడు. మిగతా బ్యాటర్లలో రూసో (22), జితేశ్ శర్మ (22), అశ్‌తోశ్ శర్మ (17 నాటౌట్), బెయిర్‌స్టో (14), శశాంక్ సింగ్ (0), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (6) చొప్పున పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో అవేశ్ ఖాన్, చాహల్ చెరో రెండు వికెట్లు, ట్రెంట్ బౌల్ట్ ఒక వికెట్ తీశారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 144 పరుగులు మాత్రమే చేయగలిగింది. 34 బంతుల్లో 48 పరుగులు చేసిన రియాన్ పరాగ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో సామ్ కర్రాన్, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్ తలో రెండేసి వికెట్లు తీశారు. అర్షదీప్ సింగ్, నాథన్ ఎల్లీస్ చెరో వికెట్ తీశారు. మరో వికెట్ రనౌట్ రూపంలో లభించింది. కాగా ఈ ఓటమితో రాజస్థాన్ రాయల్స్‌కు వరుసగా నాలుగవ ఓటమి ఎదురైంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ చేరుకున్న ఆ జట్టు అగ్రస్థానాన్ని దక్కించుకునే అవకాశాన్ని కోల్పోయింది. మిగిలివున్న రెండు మ్యాచ్‌ల్లో గెలిచివుంటే 20 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచివుండేది. కానీ పంజాబ్ కింగ్స్ చేతిలో ఓడిపోవడంతో మిగిలివున్న ఒక్క మ్యాచ్ గెలిచినా ఆ జట్టు ఖాతాలో 18 పాయింట్లే ఉంటాయి. ఇప్పటికే 19 పాయింట్లతో ఉన్న కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుని అధిగమించే అవకాశం లేదు. మరోవైపు పంజాబ్ కింగ్స్ జట్టు ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే రాజస్థాన్‌పై విజయంతో ఐపీఎల్ 2024లో 10వ స్థానం నుంచి 9వ స్థానానికి చేరింది.

## కోచ్ పదవికి దరఖాస్తులకు ఆహ్వానం: బిసిసిఐ

న్యూఢిల్లీ: భారత ప్రధాన కోచ్ పదవికి భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) దరఖాస్తులను ఆహ్వానించింది. వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే టి20 ప్రపంచకప్‌తో ప్రస్తుత చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం బిసిసిఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 27 ఆఖరి తేదీగా ప్రకటించింది. 'చీఫ్ కోచ్ ఎంపిక ప్రక్రియలో దరఖాస్తులను పూర్తిగా పరిశీలిస్తాం. ఆ తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూలు చేసి తుది జాబితాను వెల్లడిస్తాం' అని బిసిసిఐ ఓ ప్రకటనలో పేర్కొంది. 60ఏళ్లలోపు జాతీయ జట్టు తరఫున 30టెస్టులు లేదా 50వన్డేలతోపాటు రెండేళ్ల పాటు కోచ్‌గా పనిచేసిన అనుభవం తప్పనిసరి అని పేర్కొంది.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com